Postail Licence No. L/KNL/3-19(D). 2016 - 2018

# ఉత్తేజిత దినపత్రిక

ఎడిటర్ : చంద్ర శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :03 | సంచిక : 314 | పేజీలు 8 | వెల : 5 | బుధవారం 16 ఏప్రిల్ 2025





# కులమతాలతో చిచ్చు పెట్టే యత్నాలు

## వైకాపా కుయుక్తులను ఇప్పటికే గుర్తించాం

## అందరూ అప్రమత్తంగా ఉండి ఎండగట్టాలి


## మంత్రులకు వివరించిన సిఎం చంద్రబాబు




అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో కులాలు, మతాలు, ప్రాంతాల మధ్య చిచ్చుపెట్టేందుకు వైసీపీ కుట్రలు చేస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. పాస్టర్ ప్రవీణ్ పగడాల, తిరుమల గోశాల, వక్ఫ్ బిల్లు వంటి అంశాలపై వివిధ వర్గాల ప్రజలను రెచ్చగొట్టాలని చూస్తున్నారని మండిపడ్డారు. వైసీపీ నేతలంతా ఒకదాని వెంట మరొకటిగా సమస్యలను తీసుకువచ్చి ఏపీ ప్రభుత్వంపై బురద చల్లే ప్రయత్నాలు చేస్తున్నారని ఆగ్రహించారు. ఏపీ క్యాబినెట్ సమావేశం అనంతరం మంత్రులతో సీఎం చంద్రబాబు మాట్లాడారు. కూటమి నేతలంతా అప్రమత్తంగా ఉండాలని, పాస్టర్ ప్రవీణ్ విషయంలో అన్ని సాక్ష్యాలు చూపించినా ఇంకా బురదచల్లే ప్రయత్నాలు చేస్తున్నారని మండిపడ్డారు. సమాజంలో అశాంతి రేపి అల్లర్లు సృష్టించాలని వైసీపీ నేతలు కుట్రలు చేస్తున్నారని ఆగ్రహించారు. మనం ఏ నిర్ణయం తీసుకున్నా ప్రజలకు క్లియర్‌గా చెప్పి చేద్దాం. వక్ఫ్ బిల్లు, ఎస్సీ వర్గీకరణ అంశాల్లో మనం క్లియర్‌గా ఉన్నాం. వక్ఫ్ బిల్లుపై వైసీపీ మూడు రకాలుగా వ్యవహరించింది. ఆ పార్టీ ఎంపీలు లోక్ సభలో వ్యతిరేకిస్తూ రాజ్యసభలో అనుకూలంగా ఓటేశారు. మరోవైపు బయటకు వచ్చి మళ్లీ సుప్రీంకోర్టులో పిటిషన్ వేశారు. పాస్టర్ ప్రవీణ్ విషయంలోనూ విద్వేషాలు రెచ్చగొట్టేలా ప్రవర్తిస్తున్నారు. వైసీపీ వైఖరి ఎలా ఉందనేది అందరికీ అర్థం అవుతోంది. రాష్ట్ర ప్రభుత్వం, కూటమి నేతలు ఇలాంటి విషయాల్లో జాగ్రత్తగా ఉండాలి. రాజధాని అమరావతిలో అన్ని పనులకు టెండర్లు పిలిచాం. రహదారులు, రైతుల రిటర్నబుల్ ప్లాట్లలో మౌలిక సదుపాయాలు కల్పనకూ టెండర్లు పిలిచాం. భవనాల అన్నింటికీ టెండర్లు ఖరారు చేశాం. వీటన్నింటినీ మూడేళ్లలో పూర్తి చేయాలని నిర్ణయం తీసుకున్నాం. అందుకు అనుగుణంగానే ప్రణాళికలు రూపొందించాం. 2వ తేదీన ప్రధాని నరేంద్ర మోదీ అమరావతి పర్యటన ఉంటుంది. అమరావతి పనులను మోదీ రీస్టార్ట్ చేస్తారు. మూడేళ్లలో అసెంబ్లీ, హైకోర్ట్, సచివాలయం, అమరావతి పనులు మొత్తం పూర్తి అవ్వాల్సిందే. అసెంబ్లీలో అంతర్గత వసతి మొత్తం ఎలా ఉండాలనే అన్న అంశంపై మంత్రులు చర్చించాలి. ఇన్‌ఛార్జ్ మంత్రులు జిల్లాల పర్యటను వెళ్లినప్పుడు మూడు పార్టీలు నేతలను సమన్వయం చేసుకుంటూ కార్యక్రమాలు నిర్వహించాలి. సూర్యఘర్‌ను పథకాన్ని ఇంకా వేగంగా అమలు చేయాలి. ప్రభుత్వ భవనాలపైనా సూర్యఘర్ ఫలకాలు అమర్చాలి. రాజకీయంగా మేమంతా ఎక్కడా తప్పు చేయడం లేదు. కానీ అధికారుల అవినీతిపై ఎక్కువగా చర్చ జరుగుతోంది. దీన్ని వారు సరిచేసుకోవాల్సిన అవసరం ఉంది. లేని పక్షంలో తగిన చర్యలు ఉంటాయి. జిల్లాస్థాయిల్లో రెవెన్యూ అంశాల సమస్యలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. వీటిలో పోలీసులు జోక్యం చేసుకుంటున్నారని తెలిసింది.

# లిక్కర్ స్కామ్ కేసులో కీలక పరిణామం

**మాజీ ఎంపి విజయసాయికి సిట్ నోటీసులు**



**అమరావతి:** వైసీపీ హయాంలో జరిగిన లిక్కర్ స్కామ్ కేసులో కీలక పరిణామం చోటు-చేసుకుంది. మాజీ ఎంపీ విజయసాయిరెడ్డికి సిట్ అధికారులు నోటీసులు జారీ చేశారు. ఈనెల 18వ తేదీన విచారణకు రావాలని నోటీసుల్లో పేర్కొన్నారు. విజయవాడ సీపీ కార్యాలయంలో విచారణకు హాజరు కావాలని ఆదేశించారు. గతంలో లిక్కర్ స్కామ్ కేసుపై సాయిరెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ మేరకు సాక్షిగా వాంగ్మూలం ఇచ్చేందుకు రావాలంటూ సిట్ అధికారులు నోటీసుల్లో పేర్కొన్నారు. ఇదిలా ఉండగా.. మద్యం కుంభకోణంలో కీలక పాత్ర పోషించిన వైఎస్ జగన్ మోహన్ రెడ్డి బంధువు, వైసీపీ ప్రభుత్వ ఐటీ- సలహాదారు రాజ్ కసిరెడ్డి కోసం పోలీసులు, సిట్ అధికారులు గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. విచారణకు హాజకావాలని హైకోర్టు చెప్పినా.. ఆదేశాలను లెక్కచేయకుండా కసిరెడ్డి తప్పించుకుని తిరుగుతున్నాడు. ఈ మేరకు హైదరాబాద్‌లో సోమవారం నాడు ఏకకాలంలో 15 చోట్ల సిట్ అధికారులు సోదాలు నిర్వహించారు. రాయదుర్గం, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లో ఉన్న కసిరెడ్డి ఇళ్లు, కార్యాలయాల్లో తనిఖీలు చేశారు. అలాగే అతని బంధువులు, స్నేహితులు, ఆత్మీయుల ఇళ్లలోనూ సోదాలు చేశారు. ఏక్తా హైట్స్, కసిరెడ్డి భార్య డైరెక్టర్‌గా ఉన్న అరేటి ఆస్పత్రి, అలాగే అతని అత్త ఇంట్లోనూ దాడులు నిర్వహించారు. మద్యం కుంభకోణంలో ప్రతి నెలా రూ. 60కోట్ల చొప్పున ఐదేళ్లపాటు- దాదాపు రూ. 3 వేల కోట్లు- వసూలు చేయడంలో కసిరెడ్డి ప్రధాన ప్రాతధారిగా ఉన్నట్లు- అధికారులు గుర్తించారు. ఈ మేరకు విచారణ హాజరుకావాలని కోరగా.. ఇటీ-వల హైకోర్టును ఆశ్రయించారు. అక్కడ చుక్కెదురు కావడంతో తప్పించుకుని తిరుగుతున్నాడు. మరోవైపు అతను దేశం విడిచి పారిపోకుండా అధికారులు లుక్ అవుట్ నోటీ-సులు సైతం జారీ చేశారు.




## ఢిల్లీ కాలుష్యానికి చెక్ పెట్టాల్సిందే

ప్రత్యామ్నాయ ఇంధన వనరులు వాడాలి

కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ వెల్లడి





## వివేకా హత్యకేసులో కీలకపరిణామం

నిందితుల్లో ఉదయ్ కుమార్ రెడ్డికి సుప్రీం నోటీసులు

హైకోర్టులో విచారణనేటికి వాయిదా



# విశాఖలో... ఐటి విస్తరణకు పెద్దపీట



**ఎస్సీ వర్గీకరణ ముసాయిదాకు కేబినేట్ ఆమోదం**

**రూ.617 కోట్లతో అసెంబ్లీ నిర్మాణం**

**రూ.786 కోట్లతో హైకోర్టు భవన నిర్మాణం**

**నిర్మాణ పనులను ఎల్1 బిడ్డర్‌కు అప్పగింత**

**టిసిఎస్‌కు 21.66 ఎకరాల కేటాయింపు**

**30 మెగావాట్ల సామర్థ్యంతో 2 హైడల్ ప్రాజెక్టుల నిర్మాణం**

**ఎపి కేబినేట్ కీలక నిర్ణయాలు**

అమరావతి: ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన నిర్వహించిన ఏపీ కేబినెట్ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఎస్సీ వర్గీకరణ ముసాయిదా ఆర్డినెన్స్‌కు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. రూ.617 కోట్లతో అసెంబ్లీ, రూ.786 కోట్లతో హైకోర్టు భవన నిర్మాణాలకు కేబినెట్ ఆమోదం తెలిపింది. నిర్మాణ పనులను ఎల్1 బిడ్డర్‌కు అప్పగించాలని నిర్ణయించింది. స్టేట్ సెంటర్ ఫర్ క్లైమేట్ ఇన్ సిటీస్ వ్యవస్థల ఏర్పాటును ఆమోదించింది. పట్టణ ప్రాంతాల్లో వరద నిర్వహణకు ప్రత్యేక వ్యవస్థలను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. విశాఖలోని ఐటీ-హిల్ -3 పైన టీసీఎస్‌కి 21.66 ఎకరాలు, ఉరుస క్లస్టర్స్ ప్రైవేట్ లిమిటెడ్‌కి 3.5 ఎకరాలు కేటాయిస్తూ కేబినెట్ నిర్ణయం తీసుకుంది. ఉరుస క్లస్టర్‌కు కాపులుప్పాడలో 56 ఎకరాల భూమిని కేటాయింపునకు అంగీకరించింది. బలిమెల, జోలాపుట్ రిజర్వాయర్ల వద్ద చేపట్టాల్సిన హైడల్ ప్రాజెక్టులకు సంబంధించిన నిర్మాణాలపై ఒడిశా పవర్ కన్సార్టియమ్‌కు కూడా రాష్ట్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. 30 మెగావాట్ల సామర్థంతో 2 హైడల్ ప్రాజెక్టుల నిర్మాణం కోసం జలవనరుల శాఖ చేసిన ప్రతిపాదనలను కేబినెట్ ఆమోదం ఇచ్చింది. వివిధ ప్రాంతాల్లో పవన విద్యుత్, సౌర విద్యుత్ ఎ÷-లాట్ల ఏర్పాటుకు కేబినెట్ ఆమోదం ఇచ్చింది. సచివాలయంలో జరిగిన భేటీలో రాష్ట్ర అభివృద్ధికి సంబంధించిన పలు కీలక అంశాలను మంత్రిమండలి చర్చించి ఆమోదించింది. ఎస్సీ వర్గీకరణ , సీఆర్డీఏ, అసెంబ్లీ, హైకోర్టు నూతన భవనాలు వంటి 24 ప్రధాన అంశాలే అజెండాగా క్యాబినెట్ చర్చలు జరిపింది. ఈ సందర్భంగా పలు అంశాలకు సంబంధించి మంత్రిమండలి ఆమోదం తెలిపింది.

జాతీయ ఎస్సీ కమిషన్ నుంచి వచ్చిన ఎస్సీ వర్గీకరణ నివేదికపై మంత్రివర్గంలో పూర్తిస్థాయి చర్చ జరిగింది. ఎస్సీ వర్గీకరణకు సంబంధించి రాజీవ్ రంజన్ మిశ్రా కమిషన్‌ను చంద్రబాబు సర్కార్ నియమించిన సంగతి తెలిసిందే. ఆయన ఇచ్చిన నివేదికను ఏపీ శాసనసభలో ఆమోదించి జాతీయ ఎస్సీ కమిషన్‌కు పంపించారు. దాన్ని పరిశీలించిన జాతీయ ఎస్సీ కమిషన్ తిరిగి ఏపీ ప్రభుత్వానికి నివేదించింది. దీనిపై చర్చించిన మంత్రులు ఎస్సీ వర్గీకరణపై ఆర్డినెన్స్ జారీ చేసేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. అలాగే సీఆర్డీఏ

మిగతా 2లో

# నిబంధనలను ఉల్లంఘించే మిల్లర్లను ఉపేక్షించం

**ధాన్యం సకాలంలో మద్దతు ధరలకు కొనాల్సిందే**

**ధాన్యం కొన్న 24 గంటల్లోనే రైతుల ఖాతాల్లో నగదు**

**పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్**




# తిరుపతి గోశాలపై అసత్య ప్రచారం

## గతంలోనూ పింక్ డైమండ్ పేరుతో దుమారం

## విద్వేషాలురెచ్చగొట్టే వారిని ఉపేక్షించం: అనిత




అమరావతి: తిరుపతి ఆధ్యాత్మికంగా చాలా సున్నితమైన ప్రదేశమని, కానీ అక్కడా విద్వేషాలు రెచ్చగొట్టేందుకు వైసీపీ కుట్రలు చేస్తోందని హోంమంత్రి వంగలపూడి అనిత అన్నారు. ఎస్వీ గోశాలలో ఆవులు మృతిచెందాయంటూ తప్పుడు ప్రచారం చేశారని మండిపడ్డారు. క్యాబినెట్ భేటీ అనంతరం హోంమంత్రి మీడియాతో మాట్లాడారు. గతంలోనూ పింక్ డైమండ్ అని చెప్పి ప్రభుత్వంపై బురదజల్లారని అనిత ఆగ్రహించారు. చివరికి విచారణలో అసలు పింక్ డైమండే లేదని తేలిందని చెప్పుకొచ్చారు. పాస్టర్ ప్రవీణ్ విషయంలోనూ కొందరు పాస్టర్ల ముసుగులో మాట్లాడకూడని మాటలు మాట్లాడారని దుయ్యబట్టారు. మతసామరస్యాన్ని దెబ్బతీయడానికి చాలా ప్రయత్నాలు చేశారని ఆరోపించారు. పవన్ కల్యాణ్ పర్యటన వల్ల విద్యార్థులు పరీక్షలకు ఆలస్యం అయ్యారనే వార్తలో నిజం లేదని తేల్చి చెప్పారు. అసత్య ఆరోపణలు చేస్తున్న ప్రతి ఒక్కరిపై చర్యలు ఉంటాయని హోంమంత్రి అనిత హెచ్చరించారు.

ఉత్తేజిత దినపత్రిక



# ఇన్వెస్టర్లను నిండా ముంచిన రిలయన్స్, ఎస్‌బీఐ షేర్లు..



దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు కిందటి వారం భారీ నష్టాల్ని నమోదు చేసిన సంగతి తెలిసిందే. భారీ కరెక్షన్‌కు గురయ్యాయి. స్మాల్ క్యాప్, మిడ్ క్యాప్ స్టాక్స్ ధరలు భారీగా పెరగడం అనుమానాలకు తావిస్తుందని సెబీ ఛైర్‌పర్సన్ స్వయంగా చెప్పడం సహా ప్రాఫిట్ బుకింగ్ నేపథ్యంలో స్టాక్స్ భారీగా పతనమయ్యాయి. దీంతో ఇన్వెస్టర్లు భారీగా నష్టపోయారు. రిలయన్స్, ఎస్బీఐ, ఎల్ఐసీ వంటివాటి వాటానే దీంట్లో ఎక్కువ. స్టాక్ మార్కెట్లలో చాలా వరకు చిన్న, మధ్య స్థాయి కంపెనీల షేర్ల ధరలు ఇటీవలి కాలంలో బుడగల్లా పెరుగుతూ వస్తున్నాయని.. ఇది అసలే సహేతుకంగా అనిపించట్లేదని మార్కెట్ నియంత్రణ సంస్థ సెబీ ఛైర్‌పర్సన్ మాధవి పురి బచ్ కొద్దిరోజుల కింద మాట్లాడారు. దీంతో స్టాక్ మార్కెట్లు గత వారం కరెక్షన్‌కు గురైన సంగతి తెలిసిందే. మరోవైపు అంతకుముందు స్టాక్ మార్కెట్ సూచీలు రికార్డు గరిష్టాలకు చేరిన క్రమంలోనే ఇన్వెస్టర్లు లాభాల స్వీకరణకు (ప్రాఫిట్ బుకింగ్) పాల్పడ్డారు. దీంతో పలు హెవీవెయిట్ షేర్లు కిందటి వారం భారీగా పతనమయ్యాయి. ఒక్క వారం వ్యవధిలోనే ఇన్వెస్టర్లకు భారీ నష్టం వాటిల్లింది. మార్కెట్ విలువ పరంగా భారత్‌లోని టాప్ 10 కంపెనీల్లో 5 కంపెనీల మార్కెట్ విలువనే ఏకంగా రూ. 2.23 లక్షల కోట్లు పతనమైంది. వీటిల్లో ఎక్కువగా భారత అపర కుబేరుడు ముకేశ్ అంబానీకి చెందిన రిలయన్స్ ఇండస్ట్రీస్ ఎక్కువగా నష్టపోయింది. ఆ తర్వాత ప్రభుత్వ సంస్థలైన లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఉన్నాయి. కిందటి వారం బెంచ్‌మార్క్ ఇండెక్స్ సెన్సెక్స్ 1.99 శాతం లేదా 1475.96 పాయింట్లు పడిపోయింది. టాప్-10 కంపెనీల్లో నష్టపోయిన కంపెనీల జాబితాలో రిలయన్స్ ఇండస్ట్రీస్, ఐసీఐసీఐ బ్యాంకు, ఎల్ఐసీ, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సహా హిందుస్థాన్ యూనీలివర్ ఉన్నాయి. ఇదే సమయంలో మార్కెట్లు పతనమైనా.. టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, భారతీ ఎయిర్‌టెల్, ఇన్ఫోసిస్, ఐటీసీ లాభపడ్డాయి. రిలయన్స్ ఇండస్ట్రీస్ మాత్రమే అత్యధికంగా వారం వ్యవధిలో రూ. 81,763.35 కోట్ల మార్కెట్ క్యాప్ కోల్పోయింది. అంటే ఇన్వెస్టర్లు దీంట్లో పెట్టుబడులు పెట్టి ఇంత మొత్తం నష్టపోయారన్నమాట. ప్రస్తుతం ఎంక్యాప్ రూ. 19.19 లక్షల కోట్లకు చేరింది. ఎల్ఐసీ మార్కెట్ విలువ రూ. 63 వేల కోట్లు తగ్గి.. రూ. 5.84 లక్షల కోట్లకు దిగొచ్చింది. ఇక ఎస్‌బీఐ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ. 50 వేల కోట్లు పతనమై ప్రస్తుతం రూ. 6.53 లక్షల కోట్లకు చేరింది. హిందుస్థాన్ యూనీలివర్ రూ. 21 వేల కోట్లు పడిపోయి రూ. 5.46 లక్షల కోట్లకు వచ్చింది. ఐసీఐసీఐ బ్యాంక్ మార్కెట్ విలువ రూ. 6 వేల కోట్లు తగ్గి రూ. 7.57 కోట్లకు చేరింది. వీటికి భిన్నంగా టీసీఎస్ మార్కెట్ విలువ రూ. 38 వేల కోట్లు పెరిగి రూ. 15.25 లక్షల కోట్లకు ఎంక్యాప్ చేరింది. భారతీ ఎయిర్‌టెల్ ఎం-క్యాప్ రూ. 11 వేల కోట్లు ఎగబాకి రూ. 6.89 లక్షల కోట్లకు చేరింది. ఐటీసీ మార్కెట్ విలువ రూ. 7 వేల కోట్లు పెరిగి రూ. 5.23 లక్షల కోట్లకు చేరింది. బ్యాంక్ మార్కెట్ క్యాప్ రూ. 4 వేల కోట్లు ఎగబాకి రూ. 11.03 లక్షల కోట్లకు చేరింది.

**రిలయన్స్, ఎస్బీఐ, ఎల్ఐసీ వంటివాటి వాటానే దీంట్లో ఎక్కువ. స్టాక్ మార్కెట్లలో చాలా వరకు చిన్న, మధ్య స్థాయి కంపెనీల షేర్ల ధరలు ఇటీవలి కాలంలో బుడగల్లా పెరుగుతూ వస్తున్నాయని.. ఇది అసలే సహేతుకంగా అనిపించట్లేదని మార్కెట్ నియంత్రణ సంస్థ సెబీ ఛైర్‌పర్సన్ మాధవి పురి బచ్ కొద్దిరోజుల కింద మాట్లాడారు.**

# కాసులు కురిపించిన స్టాక్ ఇదే.. 10 వేలకు రూ. 6 లక్షల లాభం..

స్టాక్ మార్కెట్లలో దీర్ఘకాలంలో మంచి రిటర్న్స్ ఇచ్చే స్టాక్స్ చాలానే ఉంటాయి. ముఖ్యంగా స్టాక్ మార్కెట్లలో ఇన్వెస్ట్ చేసే వారు ఆర్థిక నిపుణుల సలహా తీసుకొని పెట్టుబడులు పెడితే మంచి లాభాలు అందుకోవచ్చు. ఇక మల్టీబ్యాగర్ స్టాక్స్ ఇన్వెస్టర్లకు కాసుల పంట పండిస్తాయి. అలాంటి ఒక మల్టీబ్యాగర్ స్టాక్ గురించి ఇప్పుడు తెలుసుకుందాం. రూ. 10 వేల పెట్టుబడిని రూ. 6 లక్షలుగా మలిచింది. మీరు పెట్టుబడులు చేస్తున్నారా? దీని కోసం స్టాక్ మార్కెట్‌ను ఎంచుకుంటున్నారా? దలాల్ స్ట్రీట్‌లో ఇన్వెస్టర్ల సంపదను ఊహించని రీతిలో పెంచిన ఎన్నో స్టాక్స్ ఉన్నాయి. సరైన సమయంలో సరైన స్టాక్ ఎంచుకొని ఇన్వెస్ట్ చేస్తేనే లాంగ్ టర్మ్‌లో మంచి లాభాలు అందుకోవచ్చు. ఆర్థిక నిపుణుల దగ్గర నుంచి సలహాలు తీసుకొని పెట్టుబడులు పెడితేనే రిస్క్ లేకుండా రిటర్న్స్ పొందే అవకాశం ఉంటుంది. కొన్ని స్టాక్స్ ఇటీవల కొంతకాలంగా పనితీరు బాగాలేకపోయినా లాంగ్ టర్మ్‌లో మాత్రం అద్భుతమైన రిటర్న్స్ ఇచ్చిన షేర్లు ఎన్నో మనం గమనించొచ్చు. అలాంటి ఒక 500 స్టాక్ గురించి చూద్దాం. దీంట్లో చిన్న మొత్తంలో పెట్టుబడి లక్షలుగా మారింది. అదే గ్లాస్‌కోట్ లిమిటెడ్. వివిధ పరిశ్రమల కోసం ఈ కంపెనీ గ్లాస్ లైన్డ్ ఎక్విప్‌మెంట్ సహా ఫిల్టర్లు, డ్రైయర్లు వంటి వాటి తయారీలో నిమగ్నమై ఉంది. గత పదేళ్లలో ఈ స్టాక్ ఏకంగా 6 వేల శాతం రిటర్న్స్ ఇచ్చింది. ఈ క్రమంలో రూ. లక్ష పెట్టుబడిని ఈ షేరు రూ. 60 లక్షలు చేసింది. అదే రూ. 10 వేల పెట్టుబడితో కూడా రూ. 6 లక్షల రిటర్న్స్ రావడం విశేషం అని చెప్పొచ్చు. ఈ షేరు కొంతకాలంగా మాత్రం నెగెటివ్‌లో ట్రేడవుతోంది. మార్కెట్లో ప్రస్తుతం ఈ స్టాక్ ధర రూ. 441.45 వద్ద ఉండగా.. నెల వ్యవధిలో 14 శాతం తగ్గింది. 6 నెలల్లో 25 శాతం పడిపోయింది. ఈ ఏడాదిలో ఇప్పటివరకు చూసినట్లయితే 17 శాతానికిపైగా దిగొచ్చింది. ఏడాది కాలంలో కూడా 15 శాతం పతనమైంది. ప్రస్తుతం ఈ కంపెనీ మార్కెట్ విలువ రూ. 3.01 వేల కోట్లుగా ఉంది. 52 వారాల గరిష్ట ధర రూ. 698.40 కాగా.. కనిష్ట ధర రూ. 436.80 వద్ద ఉంది. ఆగ్రోకెమికల్స్, స్పెషాలిటీ కెమికల్స్, డైస్, పిగ్మెంట్స్, ఏపీఐ, ఫార్మాస్యూటికల్ ఇండస్ట్రీస్ వంటి రంగాల్లో ఈ కంపెనీ కస్టమర్లు ఉన్నారు. ఇక షేర్‌హోల్డింగ్ ప్యాటర్న్ ప్రకారం ఎక్స్ఛేంజీల్లో ఉన్న సమాచారం మేరకు ప్రమోటర్ల దగ్గరే అత్యధికంగా 67 శాతం వాటా ఉంది. పబ్లిక్ షేర్ హోల్డర్ల వద్ద మిగతా 33 శాతం వాటా ఉంది. పబ్లిక్ షేర్ హోల్డర్లలో మ్యూచువల్ ఫండ్ల వాటా 3.9 శాతం కాగా.. ఫారెన్ ఇన్వెస్టర్ల వాటా 4 శాతంగా ఉంది. ఇక 2023 డిసెంబర్‌తో ముగిసిన మూడో త్రైమాసికంలో కంపెనీ రెవెన్యూ 11 శాతం పెరిగి రూ. 239 కోట్లుగా నమోదైంది. ఇక నికర లాభం 12 శాతం ఎగబాకి రూ. 28.7 కోట్లకు చేరింది. ప్రస్తుతానికి ఈ స్టాక్ టార్గెట్ ప్రైస్‌ను బ్రోకరేజీ సంస్థలు పెంచుతున్నాయి.



# స్పెషల్ స్కీమ్ తెచ్చిన బ్యాంక్.. వారికి అత్యధికంగా 9 శాతం వడ్డీ..



**అధిక ద్రవ్యోల్బణం నుంచి తప్పించుకు నేందుకు, ఆర్థిక మాంద్యం దరిచేరకుండా చూసేందుకు రెపో రేటును 4 శాతం నుంచి ఏకంగా 250 బేసిస్ పాయింట్లు పెంచి 6.50 శాతానికి చేర్చింది. దీంతో చాలా బ్యాంకులు కూడా లోన్ వడ్డీ రేట్లు పెంచి ఇదే సమయంలో డిపాజిట్లపైనే అధిక వడ్డీ ఆఫర్ చేశాయి. ఇంకొన్ని బ్యాంకులు కస్టమర్లను ఆకర్షించేందుకు లిమిటెడ్ పీరియడ్ ఆఫర్ కింద అధిక వడ్డీ రేటుతో స్పెషల్ ఫిక్స్‌డ్ డిపాజిట్ పథకాల్ని కూడా ప్రారంభిం చాయి. ఇక ఇప్పుడు ప్రముఖ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ ఒకటి స్పెషల్ ఎఫ్‌డీ తీసుకొచ్చింది. దీని వివరాలు చూద్దాం. ఇతర బ్యాంకులతో పోల్చి చూస్తే స్మాల్ ఫైనాన్స్ బ్యాంకులు పై ఎక్కువ వడ్డీ ఆఫర్ చేస్తాయి.**

కొంతకాలంగా చాలా బ్యాంకులు కూడా ఫిక్స్‌డ్ డిపాజిట్లపై ఎక్కువ వడ్డీ ఆఫర్ చేస్తున్న సంగతి తెలిసిందే. ప్రభుత్వ బ్యాంకుల కంటే ప్రైవేట్ బ్యాంకులు ఎక్కువ వడ్డీ అందిస్తుంటే.. స్మాల్ ఫైనాన్స్ బ్యాంకులు ఇంకా ఎక్కువ వడ్డీనే ఆఫర్ చేస్తుండటం గమనించొచ్చు. ఇప్పుడు ఒక స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ స్పెషల్ డిపాజిట్ తీసుకురాగా.. దీనిపైనే అధిక వడ్డీ వస్తోంది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 2022 మార్చి నుంచి 2023 మే వరకు దాదాపు సంవత్సర కాలంలోనే రెపో రేట్లను భారీగా పెంచుకుంటూ పోయింది. అధిక ద్రవ్యోల్బణం నుంచి తప్పించుకు నేందుకు, ఆర్థిక మాంద్యం దరిచేరకుండా చూసేందుకు రెపో రేటును 4 శాతం నుంచి ఏకంగా 250 బేసిస్ పాయింట్లు పెంచి 6.50 శాతానికి చేర్చింది. దీంతో చాలా బ్యాంకులు కూడా లోన్ వడ్డీ రేట్లు పెంచి ఇదే సమయంలో డిపాజిట్లపైనే అధిక వడ్డీ ఆఫర్ చేశాయి. ఇంకొన్ని బ్యాంకులు కస్టమర్లను ఆకర్షించేందుకు లిమిటెడ్ పీరియడ్ ఆఫర్ కింద అధిక వడ్డీ రేటుతో స్పెషల్ ఫిక్స్‌డ్ డిపాజిట్ పథకాల్ని కూడా ప్రారంభిం చాయి. ఇక ఇప్పుడు ప్రముఖ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ ఒకటి స్పెషల్ ఎఫ్‌డీ తీసుకొచ్చింది. దీని వివరాలు చూద్దాం. ఇతర బ్యాంకులతో పోల్చి చూస్తే స్మాల్ ఫైనాన్స్ బ్యాంకులు పై ఎక్కువ వడ్డీ ఆఫర్ చేస్తాయి. ఇంకా స్పెషల్ స్కీమ్స్‌పై అంతకుమించి వడ్డీ పొందొచ్చు. మరోవైపు సాధారణ ప్రజలతో పోలిస్తే సీనియర్ సిటిజెన్లకు ఎక్కువ వడ్డీ వస్తుంది. చాలా బ్యాంకుల్లో ఇది వారితో పోలిస్తే 50 బేసిస్ పాయింట్లు ఎక్కువే ఉంటుంది. ఉజ్జీవన్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకు 15 నెలల కాలపరిమితితో ఒక ప్రత్యేక ఫిక్స్‌డ్ డిపాజిట్ అందుబాటులోకి తీసుకొచ్చింది. దీనిపై రెగ్యులర్ సిటిజెన్లకు అత్యధికంగా 8.50 శాతం వడ్డీ అందిస్తుండగా.. అదే సీనియర్ సిటిజెన్లకు అయితే మరో 50 బేసిస్ పాయింట్లు ఎక్కువ చేసి 9 శాతం వడ్డీ ఆఫర్ చేస్తోంది. ఈ మేరకు బ్యాంక్ తాజాగా అధికారిక ప్రకటనలో వెల్లడించింది. రూ. 2 కోట్ల లోపు డిపాజిట్లపై ఇది వర్తిస్తుంది. స్వల్పకాలంలో డిపాజిట్లపై ఎక్కువ వడ్డీ ఆశించే వారి కోసం ఈ స్కీమ్ తీసుకొచ్చినట్లు బ్యాంక్ స్పష్టం చేసింది. రూ. లక్ష డిపాజిట్ చేస్తే..

ఇక 15 నెలల వ్యవధిపై రూ. లక్ష డిపాజిట్ చేస్తే రెగ్యులర్ సిటిజెన్లకు 8.50 శాతం వడ్డీ రేటు ప్రకారం రూ. 10,253 వడ్డీ పొందుతారు. మొతం చేతికి 15 నెలల్లో రూ. 1,10,253 వస్తుంది. ఇదే సీనియర్ సిటిజెన్ల విషయానికి వస్తే.. 9 శాతం వడ్డీ ప్రకారం 15 నెలల్లో రూ. లక్ష డిపాజిట్‌పై రూ.10,853 వడ్డీ అందుతుంది. చేతికి మొత్తం రూ. 1,10,853 వస్తుంది. ప్లాటినా డిపాజిట్‌పై సీనియర్ సిటిజెన్లకు 9.20 శాతం వడ్డీ కింద రూ. 11,093 వడ్డీ వస్తుంది. 15 నెలల్లోనే లక్ష డిపాజిట్‌ను రూ. 1,11,093 చేసింది.



# యువరాణి కేట్ మిడిల్టన్ అదృశ్యం..

బ్రిటన్ యువరాజు విలియం సతీమణి, ప్రిన్సెస్ ఆఫ్ వేల్స్ కేట్ మిడిల్టన్ కొద్దిరోజులుగా బాహ్య ప్రపంచంలో కనిపించడం లేదు. దాంతో ఆమె చుట్టూ ఎన్నో కథనాలు వినిపిస్తున్నాయి. ఇటీవల కెన్సింగ్టన్ ప్యాలెస్ విడుదల చేసిన ఎడిటెడ్ ఫొటోతో ఆ ఊహాగానాలు మరింత బలపడ్డాయి. ఈ క్రమంలో విలియం వివాహేతర సంబంధంపై కథనాలు వైరల్‌గా మారాయి. కథనాల ప్రకారం.. బ్రిటన్ రాజవర్గాలతో అత్యంత సన్నిహిత సంబంధాలున్న కుటుంబంలో జన్మించిన సారా రోజ్ హాండ్బరీతో అఫైర్ పెట్టుకున్నారు. బ్రిటన్ రాజకుటుంబంలో జరుగుతున్న పరిణామాలు వారి అభిమానులను తీవ్ర ఆందోళనకు గురిచేస్తున్నాయి. గత కొద్ది రోజులుగా యువరాణి కేట్ మిడిల్టన్ బయట ప్రపంచానికి కనిపించడం లేదు. ఆమె అదృశ్యంపై రోజుకో ప్రచారం తెరపైకి వస్తోంది. పొత్తి కడుపులో సమస్యకు శస్త్రచికిత్స చేయించుకున్నారని ప్రిన్స్ అండ్ ప్రిన్సెస్ ఆఫ్ వేల్స్ కార్యాలయం జనవరిలో ప్రకటించింది. ప్రస్తుతం ఆమె విశ్రాంతి తీసుకుంటున్నారని, త్వరలోనే విధుల్లో పాల్గొంటారని తెలిపింది. కానీ, ఆమె బాహ్య ప్రపంచానికి కనిపించకపోవడంతో ఆమె కోమాలో ఉన్నారని, మరొకరితో యువరాజు విలియం ప్రేమాయణం నడుపుతుండటమే అందుకు కారణమని.. ఇలా అనేక ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఇటీవల కెన్సింగ్టన్ ప్యాలెస్ విడుదల చేసిన ఎడిటెడ్ ఫొటోతో అవి మరింత తీవ్రమయ్యాయి. ఈ నేపథ్యంలో లండన్‌లోని విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ అమెరికాకు చెందిన న్యూయార్క్ పోస్ట్ సంచలన కథనాన్ని ప్రచురించింది. ఆ కథనం ప్రకారం.. కేట్ మిడిల్టన్ వ్యవహారాలను చక్కబెట్టే చాలా మంది సీనియర్ సిబ్బందికి కొన్ని రోజులుగా ఆమె వివరాలేమీ తెలియడం లేదు. వాళ్లెవరూ ఇటీవల ఆమెను చూసిన, మాట్లాడిన సందర్భాలు లేవు. కెన్సింగ్టన్ ప్యాలెస్ ప్రకటన వచ్చే వరకు ఆమె సర్జరీ గురించీ వారికి తెలియదు. అసలేం జరుగుతుందో కొంత మందికి మాత్రమే తెలుసు. వారు మాత్రం నోరు విప్పడం లేదని, దీంతో అంతా అయోమయంగా ఉందని.. ఆందోళనకు గురిచేస్తోందని వారు అన్నట్టు న్యూయార్క్ పోస్ట్ కథనం తెలిపింది. కింగ్ ఛార్లెస్, ఆయన సతీమణి క్యామిల్లా మాత్రమే కేట్‌ను కలుస్తున్నా రని, ఆమె ఆరోగ్య పరిస్థితిని చాలా రహస్యంగా ఉంచుతున్నారని చెప్పినట్టు పేర్కొంది. మరోవైపు, ఆమె త్వరలోనే ప్రజల ముందుకు వస్తారని అధికారిక వర్గాల ద్వారా తమకు సమాచారం ఉందని 'ది సండే టైమ్స్' వెల్లడించింది. ఆ సమయంలోనే తన ఆరోగ్యానికి సంబంధించిన వివరాలను ఆమె పంచుకునే అవకాశం ఉందని తెలిపింది. రాజకుటుంబం త్వరలో ఆమె ఫొటోను కూడా విడుదల చేయనున్నట్లు తెలు స్తోందని పేర్కొంది. తన విషయంలో వస్తున్న వదంతులు, ఊహాగానాలను పట్టించుకోకుండా ప్రస్తుతం కోలుకోవడానికి ప్రాధాన్యత ఇస్తున్నారని చెప్పింది. కేట్ లేదా విలియం తన వైద్య రికార్డులను బయటపెట్టాలనుకోవడం లేదని తెలిపింది.

# 58 ఏళ్ల వయసులో బిడ్డకు జన్మనిచ్చిన సిద్ధూ మూసేవాలా తల్లి



కాంగ్రెస్ నాయకుడు, పంజాబీ గాయకుడు సిద్ధూ మూసేవాలా 2022 మే 29న హత్యకు గురయ్యాడు. ముఠాల మధ్య జరిగిన ఆధిపత్య పోరే ఆయన హత్యకు కారణమైనట్టు పోలీసుల విచారణలో వెల్లడయ్యింది. అయితే, అప్పట్లో ఈ హత్య దేశవ్యాప్తంగా సంచలనం రేపింది. పెద్ద ఎత్తున సిద్ధూ మద్దతుదారులు రోడ్లపైకి వచ్చి నిరసనలు తెలిపారు. అయితే, ఒక్కడే కొడుకు కావడంతో మూసేవాలా తల్లిదండ్రులు.. ఎంతో కలత చెందారు. మళ్లీ తమ కొడుకు పట్టాలని కోరుకున్నారు. దాదాపు రెండేళ్ల కిందట దుండుగులు జరిపిన కాల్పుల్లో పంజాబీ గాయకుడు, కాంగ్రెస్ నేత సిద్ధూ మూసేవాలా ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. స్నేహితులతో కలిసి కారులో వెళుతున్న సిద్ధూపై ప్రత్యర్థులు కాల్పులకు పాల్పడ్డారు. ఈ ఘటనలో సిద్ధూ అక్కడికక్కడే చనిపోయాడు. పంజాబ్‌తో పాటు దేశ విదేశాల్లో అభిమానులను సంపాదించుకున్న గాయకుడి హత్య అప్పట్లో సంచలనం సృష్టించింది. ఆయన అభిమానులు వీధుల్లోకి వచ్చి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టి.. హంతకులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. సిద్ధూ మూసేవాలా అలియాస్ శుభ్ దీప్ సింగ్ మళ్లీ పుట్టాడు. అవును 58ఏళ్ల వయసులో అతడి తల్లి పండంటి మగబిడ్డకు జన్మనిచ్చారు. ఒక్కగానొక్క కొడుకు హత్యకు గురవడంతో సిద్ధూ తల్లి 58 ఏళ్ల చరణ్ కౌర్ సాహసం చేశారు. ఐవీఎఫ్ ద్వారా గర్భం దాల్చి.. బిడ్డను కన్నారు. ఈ విషయాన్ని సిద్ధూ తండ్రి బాల్కౌర్ సింగ్.. సోషల్ మీడియాలో తెలియజేశారు. ఒడిలో పసికందుతో బాల్కౌర్ సింగ్ పోస్టు చేసిన ఫొటో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. దేవుడి దయ, సిద్ధూ అభిమానుల ఆశీస్సులు, శ్రేయోభిలాషుల దీవెనలతో తమకు కొడుకు పుట్టాడని తన ఇన్ స్టాలో పోస్ట్ చేశారు. తల్లీబిడ్డలు ఆరోగ్యంగా ఉన్నారని వెల్లడించారు. సిద్ధూ మూసేవాలా ఫొటో పక్కన ఒడిలో బాబుతో ఉన్న ఈ ఫొటో ప్రస్తుతం వైరల్‌గా మారింది. దీనిపై సిద్ధూ అభిమానులు స్పందిస్తూ సంతోషంగా కామెంట్లు పెడుతున్నారు. సిద్ధూ భాయ్ మళ్లీ వచ్చాడంటూ సంబరపడిపోతున్నారు. ఇక, సిద్ధూ మూసేవాలా హత్య వెనుక కెనడాకు చెందిన గ్యాంగ్‌స్టర్ ఉన్నట్టు పోలీసులు తెలిపారు. ముఠాల మధ్య ఉన్న శత్రుత్వమే దీనికి కారణమని పేర్కొన్నారు. గన్ కల్చర్, వివాదాస్పద సాహిత్యం, మతపరమైన మనోభావాలను కించపరచడం వంటి విమర్శలను సిద్ధూ ఎదుర్కొన్నాడు, ముఖ్యంగా సిక్కుల్లో గౌరవనీయమైన వ్యక్తి మై భాగో గురించి చేసిన వ్యాఖ్యలతో న్యాయపరమైన సవాళ్లను ఎదుర్కొన్నారు.

# క్లాస్ రూమ్‌లో ఐటమ్ సాంగ్‌కి డ్యాన్స్ ఇరగదీసిన టీచర్..

తమ టీచర్ పుట్టిన రోజు కావడంతో పిల్లలు ఆమెను సర్‌ప్రైజ్ చేశారు. వేడుకలను నిర్వహించడంతో ఆమె చాలా సంతోషించింది. ఈ ఆనందంలో ఓ పాటకు పాదం కదిపింది. ప్రస్తుతం దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. తరగతి గదిలో ఓ టీచర్ ఐటమ్ సాంగ్‌కు డాన్స్ ఇరగదీసింది. టీచర్ డ్యాన్సు చేస్తుంటే.. విద్యార్థులు చప్పట్లు కొడుతూ ఆమెను ప్రోత్సహిస్తున్న ఈ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ వీడియోను చూసిన నెటిజన్లు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. బాలీవుడ్ సినిమా బంటీ ఔర్ బబ్లీలో ఐశ్వర్య రాయ్ డ్యాన్సుచేసిన 'కజ్‌రారే' పాటకు టీచర్ నృత్యం చేస్తుండగా విద్యార్థులు ఆమెను ప్రోత్సహిస్తున్నారు. మధ్యలో ఆమె ఓ విద్యార్థి నుంచి ఎర్రటి దుపట్టాను తీసుకొని మరింత హుషారుగా డాన్స్ చేశారు. క్లాసులో పిల్లలు తమ టీచర్ పుట్టినరోజు జరుపుతున్న సందర్భంగా ఆమె ఈ నృత్యం చేసినట్లు తెలుస్తోంది. క్లాస్‌రూమ్‌లోని బ్లాక్‌బోర్డ్‌పై 'హ్యాపీ బర్త్‌డే రష్మీ మేడమ్' అని రాసి ఉన్నట్లుగా వీడియోలో కనిపిస్తుంది. ఈ వీడియోను ఎక్స్‌లో పోస్టు చేయడంతో నెటిజన్లు మాత్రం భిన్నంగా స్పందిస్తున్నారు. ఓ నెటిజన్ స్పందిస్తూ 'సంప్రదాయాలు, విలువలకు ప్రాధాన్యమిచ్చే మన దేశంలో టీచర్ ఇలా క్లాస్ రూమ్‌లో ఐటమ్ సాంగ్‌కు డాన్స్ చేయడం సరికాదు' అని పోస్ట్ పెట్టాడు. మరొకరు మాత్రం ఇతరులు సంతోషంగా ఉంటే కొందరు చూడలేరని, ఆమె ఆనందంలో డ్యాన్స్ చేస్తుంది.. టీచర్ అయినంత మాత్రాన ఆమెకు డ్యాన్స్ చేసే అర్హత లేదా? అమ్మాయిలు చేసే ప్రతీ పనికి తీర్పులు ఇవ్వడమే ఇక్కడి వారి పని' అని మండిపడ్డారు. మరికొందరు స్పందిస్తూ ప్రజలు విశాల భావంతో ఉండాలని అభిప్రాయపడ్డారు. 2023 డిసెంబర్‌లో ప్రముఖ గజల్ పాట గులాబీ షరారాపై టీచర్ కాజల్ అసుదానీ తన విద్యార్థులతో కలిసి డ్యాన్స్ చేస్తున్న వీడియో వైరల్ అయింది.

# గుజరాత్ యూనివర్సిటీలో మూక దాడి..

గుజరాత్ విశ్వవిద్యాలయంలో శనివారం రాత్రి విదేశీ విద్యార్థులపై ఓ గుంపు దాడికి పాల్పడింది. ఈ ఘటనలో ఐదుగురు విదేశీ విద్యార్థులకు గాయాలు కాగా.. వీరిని ఆస్పత్రికి తరలించి చికిత్స అందజేస్తున్నారు. దాడి ఘటనపై గుజరాత్ ప్రభుత్వం తీవ్రంగా స్పందించింది. ఆ రాష్ట్ర హోం మంత్రి హర్ష్ సంఘ్వీ.. పోలీస్ ఉన్నతాధికారులకు ఆదేశాలు జారీ చేశారు. రంజాన్ కావడంతో యూనివర్సిటీలో మసీదు లేకపోవడం వల్ల వీరంతా ఓ చోట చేరి నమాజ్ చేసుకుంటున్నారు. గుజరాత్ విశ్వవిద్యాలయంలోని హాస్టల్‌లో మూక దాడి చోటుచేసుకుంది. ఈ దాడిలో ఐదుగురు విదేశీ విద్యార్థులు గాయపడ్డారు. శనివారం రాత్రి ఆఫ్రికా దేశాలు, అఫ్ఘనిస్థాన్‌బీ ఉజ్బెకిస్థాన్ చెందిన విద్యార్థులు నమాజ్ చేస్తున్న సమయంలో ఈ ఘటన జరిగింది. ఈ ఘటనపై స్పందించిన గుజరాత్ హోం మంత్రి హర్ష్ సంఘ్వీ.. పోలీస్ ఉన్నతాధికారులతో మాట్లాడారు. దర్యాప్తు పారదర్శకంగా సాగాలని, వీలైనంత త్వరగా నిందితులను అరెస్ట్ చేయాలని సూచించారు. అఫ్గన్ విద్యార్థి ఒకరు మాట్లాడుతూ... యూనివర్సిటీ ప్రాంగణంలో మసీదు లేకపోవడంతో హాస్టల్‌లో మేమంతా చేరి నమాజ్ చేసుకుంటున్నామని చెప్పాడు. ఇంతలోనే కర్రలు, కత్తులతో ఓ గుంపు మాపై దాడి చేసి, ధ్వంసం చేసిందని ఆరోపించాడు. హాస్టల్ వద్ద సెక్యూరిటీ ఆ గుంపును ఆపడానికి ప్రయత్నించి విఫలమయ్యారని తెలిపాడు. హాస్టల్‌లో నమాజ్ చేసుకోడానికి ఎవరు అనుమతించారని ఆగ్రహం వ్యక్తం చేస్తూ.. ముస్లింలకు వ్యతిరేకంగా నినాదాలు చేసినట్టు చెప్పారు.' గదుల్లో ఉన్నవారిపై దాడిచేసి ల్యాప్‌టాప్‌లు, మొబైల్ ఫోన్లు, బైక్‌లను ధ్వంసం చేశారు' అని మరో విద్యార్థి వాపోయాడు. ఈ ఘటనలో మొత్తం ఐదుగురు విదేశీ విద్యార్థులకు గాయాలయ్యాయి. వీరిలో ఇద్దరు అఫ్రికా దేశీయులు, అఫ్గన్, శ్రీలంక, తుర్క్‌మెనిస్థాన్ నుంచి ఒక్కొక్కరు ఉన్నారు. ఘటన జరిగిన అరగంట తర్వాత పోలీసులు వచ్చారని, వారిని చూసి అల్లరి మూక పారిపోయిందన్నారు. గాయపడిన విద్యార్థులను చికిత్స కోసం ఆస్పత్రిలో చేర్పించి, ఆయా దేశాల రాయబార కార్యాలయాలకు సమాచారం ఇచ్చినట్టు అధికారులు తెలిపారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ధ్వంసమైన బైక్‌లు, ల్యాప్‌టాప్‌లు, చిందరవందరగా ఉన్న గదులు వీడియోల్లో కనిపిస్తోంది. అంతేకాదు, విదేశీ విద్యార్థులపై కొందరు రాళ్లు రువ్వుతూ, నోటికొచ్చినట్టు బూతులు మాట్లాడుతున్నారు. భయపడిపోతున్న విదేశీ విద్యార్థులు.. ఇది ఆమోదయోగ్యం కాదని భయంతో పరుగులు పెడుతుండటం వీడియోల్లో రికార్డయ్యింది. ఈ ఘటనపై హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ మండిపడ్డారు.

ఈ ఘటనపై ప్రధాని మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా జోక్యం చేసుకోవాలని డిమాండ్ చేశారు. 'ఇది చాలా సిగ్గుచేటు.. ముస్లింలు తమ మతాన్ని శాంతియుతంగా ఆచరించినప్పుడే మీ భక్తి, మతపరమైన నినాదాలు బయటకు వస్తాయి. ముస్లింలను చూడగానే మీకు చెప్పలేనంత కోపం వచ్చినప్పుడు. సామూహిక రాడికలైజేషన్ కాకపోతే ఇది ఏమిటి? ఇది అమిత్ షా.. నరేంద్ర మోదీ సొంత రాష్ట్రంలో జరిగింది.. బలమైన సందేశం పంపడానికి వారు జోక్యం చేసుకుంటారా? నాకు ఊపిరి ఆడటం లేదు..ముస్లింల పట్ల వ్యతిరేకత, ద్వేషం భారతదేశం సద్భావనను నాశనం చేస్తోంది' అని ఆయన ఎక్స్‌లో ఒక పోస్ట్ పెట్టారు.

# గంగమ్మ జాతరను ఘనంగా నిర్వహిద్దాం..



**తిరుపతి, ఉత్తేజిత ప్రతినిధి, ఏప్రిల్ 15.**

తిరుపతి తాతయ్యగుంట గంగమ్మ జాతరను అద్భుతంగా నిర్వహించేందుకు అందరూ కలసికట్టుగా పని చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. మంగళవారం ఉదయం తాతయ్యగుంట గంగమ్మ గుడిలో జాతరకు చేయాల్సిన ఏర్పాట్లపై డిప్యూటీ మేయర్ ఆర్.సి.మునికృష్ణ, అన్ని విభాగాల అధికారులతో కలసి కమిషనర్ పరిశీలించారు. గతంలో ఏర్పాట్లు, ప్రస్తుతం చేయాల్సిన ఏర్పాట్లపై అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ తాతయ్యగుంట గంగమ్మ జాతర వైశిష్ట్యానికి తగ్గట్టుగా అన్ని ఏర్పాట్లు ఏర్పాట్లు చేసేందుకు అధికారులు, సిబ్బంది ప్రణాళికలు సిద్ధం చేయాలని అన్నారు. నగరపాలక సంస్థ తరపున చేయాల్సిన అన్ని ఏర్పాట్లను పరిశీలించాలని అన్నారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా త్రాగునీరు సరఫరా చేయాలని, వాహనాలు పార్కింగ్, క్యూ లైన్ల ఏర్పాటు, భక్తులు పొంగళ్ళు పెట్టుకునేందుకు చేయాల్సిన ఏర్పాట్లపై అధికారులు అన్ని ప్రణాళికలు సిద్ధం చేయాలని అన్నారు. అలాగే భక్తులకు ఇబ్బంది లేకుండా ప్రథమ చికిత్స కేంద్రాలు ఏర్పాటు చేయాలని అన్నారు. ముఖ్యంగా

పారిశుద్ధ్య నిర్వహణలో ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా చూడాలని అన్నారు. కమిషనర్ వెంట తాతయ్య గుంట గంగమ్మ గుడి ఈఓ జయకుమార్, మునిసిపల్ ఇంజినీర్ తులసి కుమార్ , డి.ఈ రాజు, ఏసిపి బాలాజీ, రెవెన్యూ ఆఫీసర్లు సేతుమాధవ్, రవి, సర్వేయర్ కోటేశ్వర రావు,శానిటరీ సూపర్ వైజర్ సుమతి తదితరులు ఉన్నారు.

# రెండు రోజుల పర్యటన నిమిత్తం ఈ నెల ఏప్రిల్ 16న (నేడు) అసెంబ్లీ పద్దుల కమిటీ జిల్లాకు రాక : జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్

**తిరుపతి , ఉత్తేజిత ప్రతినిధి,ఏప్రిల్ 15:**



రెండు రోజుల పర్యటన నిమిత్తం ఈ నెల ఏప్రిల్ 16 న అసెంబ్లీ పద్దుల కమిటీ జిల్లాకు రానుందని తిరుపతి జిల్లా కలెక్టర్ డా.వెంకటేశ్వర్ ఎస్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.అసెంబ్లీ పద్దుల కమిటీ ఛైర్మన్ జోగేశ్వర రావు తో పాటు 11 మంది సభ్యులతో కూడిన పద్దుల కమిటీ ఏప్రిల్ 15 న విజయవాడ నుండి రాత్రి బయలుదేరి 16 వ తేది ఉదయం 5.15 గంటలకు తిరుపతి శ్రీ పద్మావతి అతిథి గృహం చేరుకుని అనంతరం 11.00 గంటలకు రోడ్డు మార్గాన బయల్దేరి చిత్తూరు జిల్లా సమీక్ష ముగించుకుని, సాయంత్రం 5.30 గం.లకు రోడ్డు మార్గంలో బయలుదేరి రాత్రి 7.30 గంటలకు తిరుమల చేరుకొని రాత్రి బస చేసి 17వ తేది ఉదయం శ్రీ వారి దర్శనం చేసుకుని, 10.00 గంటలకు తిరుమల నుండి బయలుదేరి తిరుపతి శ్రీ పద్మావతి అతిథి గృహం చేరుకొని 11.30గంటలకు పద్మావతి అతిథి గృహం నందు టి.టి.డి ఈ.ఓ మరియు ఇతర అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి సాయంత్రం 5.15 గంటలకు రైలు మార్గం ద్వారా విజయవాడ తిరుగు ప్రయాణం కానున్నారని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# రాష్ట్రస్థాయి బండలాగుడు పోటీలు

**బేతంచర్ల : ఉత్తేజిత ప్రతినిధి** : బేతంచర్ల పట్టణ రైతు సంఘం ఆధ్వర్యంలో శ్రీదేవి,భూదేవి చెన్నకేశవ స్వామి తిరుణాల సందర్భంగా రాష్ట్రస్థాయి బండలాగుడు పోటీలను బండ సైజు 15 ఘ.అడుగులు నిర్వహిస్తున్నట్లు మంగళవారం తెలిపారు.వారు మాట్లాడుతూ... మొదటి బహుమతి రూ50,000 రెండవ బహుమతి రూ40,000 మూడవ బహుమతి రూ30,000 నాల్గవ బహుమతి రూ20,000 ఐదవ బహుమతి రూ10,000 రూపాయలు పెట్టినట్లు వారు తెలిపారు.ఈనెల ఏప్రిల్ 17న బేతంచర్ల పట్టణంలోని శ్రీ ఆంజనేయ స్వామి భజన మందిరంలోతమ పేర్లను నమోదు చేసుకొను వచ్చునని వారు తెలిపారు.పాల్గొను వృషభ రాజులకు ఎంట్రీ ఫీజు రూ500/- రూపాయలు మాత్రమే.పూర్తి వివరాలకు 9848759195,9885849113,9848965056 నంబర్లను సంప్రదించవలసిందిగా వారు కోరారు.

# అక్రమంగా తొలగించిన వివోఏలను విధుల్లోకి తీసుకోవాలి-సిఐటియు

## వెలుగు కార్యాలయానికి తాళం వేసి నిరసన తెలియజేసిన వివోఏలు

**బేతంచర్ల : ఉత్తేజిత ప్రతినిధి**

: మండలంలో అక్రమంగా తొలగించిన వివో ఏ లను విధుల్లోకి తీసుకోవాలని సిఐటియు ఆధ్వర్యంలో సిఐటియు మండల నాయకులు ఎన్ వెంకట రమణ ఆధ్వర్యంలో పాత బస్టాండ్ నుండి వెలుగు కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు.అనంతరం వెలుగు కార్యాలయంలోకి ప్రవేశించి ఏపిఎం పై నినాదాలు చేశారు.వెలుగు కార్యాలయం అధికారులను బయటకు పంపించి వెలుగు కార్యాలయంకు తాళం వేసి నిరసన కార్యక్రమం తెలియజేశారు.ఈ సందర్భంగా వివోఏల యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుపతయ్య,సిఐటియు జిల్లాఉపాధ్యక్షులు వై ఎల్లయ్య,మండల నాయకులు వైబి వెంకటేశ్వర్లు,మధు శేఖర్,లు మాట్లాడుతూ మండలంలోని ఆయా గ్రామాలలోపనిచేస్తున్న వివోఏలను గ్రామ ఐక్య సంఘాలలోఎలాంటి తీర్మానాలు లేకుండా,గ్రామ ఐక్య సంఘాలకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా మండల సమైక్యల తీర్మానం చేసి ఎపియం అక్రమంగా తొలగించడం చాలా దారుణం అన్నారు.వివోఏ లను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.ఏపీఎం నిబంధనలకు విరుద్ధంగా వివోఏ లను తొలగించడం ఎంత వరకు సమాజమని వారు




ప్రశ్నించారు.కూటమి ప్రభుత్వం వస్తే గత ప్రభుత్వ హాయంలో ఎలాంటి నిబంధనలు ఉండవని సమస్యలు పరిష్కారం అవుతాయని నమ్మి ఓటు వేస్తే చిరుద్యోగులు అయినా వివోఏ లను తొలగించడం అన్యాయమని వారు అన్నారు.తొలగింపుల్లో, నియామకాల్లోఏపీఎం,సీసీలు ఎటువంటి జోక్యం తగదని గ్రామైక్య సంఘాల అభిప్రాయం మేరకే ఇవి జరగాలని కోర్టు తీర్పు ఇచ్చినప్పటికీ ఇప్పటికీ ఎవరిని కొనసాగించే పరిస్థితి లేదన్నారు.

హైకోర్టు తీర్పును కూడా అమలు చేయని పరిస్థితి మండలంలో ఉందన్నారు. తక్షణమే తొలగించిన వివోలను వెంటనే విధులకు తీసుకోవాలని లేని పక్షంలో నిరాహార దీక్షలకు కూర్చోడానికైనా సిద్ధంగా ఉన్నామని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో వివో ఏలు మరియు గ్రామ ఐక్య సంఘాల లీడర్లు, సభ్యులు,సిఐటియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేడు మండల సర్వ సభ్య సమావేశం:ఎంపీడీఓ రాణెమ్మ

**సి. బెళగల్ ఉత్తేజిత న్యూస్ ఏప్రిల్ 15**



సి.బెళగల్ మండలంలోని స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడు వారి బుధవారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించబడునని ఎంపీడీఓ రాణెమ్మ తెలిపారు. కావున గౌరవ పార్లమెంట్ సభ్యులు, గౌరవ శాసనసభ సభ్యులు, గౌరవ మండల సభ్యులు, గౌరవ మండల ప్రాదేశిక సభ్యులు, గ్రామపంచాయతీ సభ్యులు మరియు మండల మరియు గ్రామస్థాయి అధికారులు సర్వసభ్య సమావేశం తప్పనిసరిగా హాజరు కావలసిందిగా తెలిపారు. అలాగే మండల స్థాయి అధికారులు తమ తమ శాఖలకు సంబంధించిన అభివృద్ధి పనుల వివరములను తెలుగు భాషలో ఆరు పత్రులను కార్యాలయమునకు తీసుకురావాల్సిందిగా తెలిపారు.

# రష్యా బాటలోనే.. ట్రంప్ యుద్ధం !

ఉక్రెయిన్ యుద్ధం ఇంకా ముగియనే లేదు...ట్రంప్ రూపంలో మరో యుద్ధం మొదలయ్యింది. ఉక్రెయిన్‌పై రష్యా దాడులతో ప్రపంచ ఆర్థిక వ్యవస్థ అనేక ఒడిదుడుకులను ఎదుర్కొంటోంది. ఇది ఇంకా కొనసాగుతుండగానే గాజాపై ఇజ్రాయిల్ దాడులు కూడా ప్రభావం చూపాయి. ఇలా అంతర్జాతీయంగా జరుగుతున్న దాడుల కారణంగా ప్రపంచ మార్కెట్లు కుదుపునకు గురవుతున్నాయి. తాజాగా ట్రంప్ అమెరికా అధ్యక్షుడు కాగానే మరో రకమైన యుద్దానికి తెరతీసారు. సుంకాలతో ప్రపంచ దేశాల ఆర్థిక వ్యవస్థపై దాడి మొదలు పెట్టారు. ఇది తమకూ వర్తిస్తుందని గుర్తించడం లేదు. అందుకే చైనా ధీటుగానే స్పందిస్తోంది. కొన్ని వస్తువులపై అమెరికాకు పోటీగా సుంకాలు విధించడంతో పాటు, మరికొన్న వస్తువులను అమెరికాకు సరఫరా చేయడం ఆపేసింది. ఉక్రెయిన్‌పై రష్యా దాడితో ఒక్క ఉక్రెయినే కాకుండా రష్యా కూడా కోలుకోలేని విధంగా దెబ్బతింది. అంతేగాకుండా యుద్దానికి దిగితే విరమించుకోవడం అంత ఈజీ కాదని తెలిసి వచ్చింది. ఈవ్యవహారం సమసిపోక ముందే ఇప్పుడు ట్రంప్ తీరుతో ప్రపంచ ఆర్థిక వ్యవస్థ అనేక విధాలుగా ఒడిదుడుకులను ఎదుర్కొంటోంది. అంతకుమించి అమెరికాలో కూడా ప్రజలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. రోడ్డెక్కి ధర్నలు చేస్తున్నారు. ట్రంప్ విధానాలను తూర్పారా బదుతున్నారు. అయినా ట్రంప్‌లో ఏ మాత్రం పశ్చాత్తాపం కనిపించడం లేదు. ప్రపంచ దేశాలు అన్నిటినీ ట్రంప్ వచ్చీరాగానే ఆందోళనలో పడేశాడు. అమెరికాలో చదువుకుంటున్న వారిని, అక్కడికి వెళ్లి ఉంటున్న వారిలో సైతం కంటిమీద కునుకు లేకుండా చేశాడు. ప్రపంచ దేశాల ప్రజలు ట్రంప్ చర్యలు చూసి నవ్వుకుంటున్నారు. సకల దేశాలపై విధించిన సుంకాల వివరాలను ట్రంప్ ప్రకటించారు. కొన్ని దేశాల విషయంలో మాత్రం కొంత ఉదారతను చూపారు. నిరుద్యోగం భారీగా పెరగడం, ద్రవ్యోల్బణం కట్టడి చేయడం లక్ష్యంగా సమస్యలను తొలగిం చేందుకు ట్రంప్ సంకల్పించారు. అమెరికా మహా సంపన్న దేశం. మహాశక్తిమంతమైన దేశం. వైజ్ఞానిక, సాంకేతిక నవకల్పనలు అన్నీ ఆ దేశ ప్రతిభా ఫలాలే. ప్రపంచ అత్యుత్తమ విశ్వవిద్యాలయాలు, ప్రయోగ శాలలు, ఉత్కృష్ట కంపెనీలు అమెరికా లోనే ఉన్నాయి. అమెరికా డాలర్ రిజర్వ్ కరెన్సీగా ప్రపంచ దేశాల ఆమోదం పొందింది. అమెరికా గ్రీన్ కార్డ్, అమెరికా పాస్‌పోర్ట్ ప్రపంచ వ్యాప్తంగా ఎంతో మందిని ఆకర్శిస్తోంది. ఉద్యోగం దొరికితే చాలు అక్కడే స్థిరపడి పోవాలనుకునే భారతీయులు ఎందరో. చైనా, ఇండియాతో సహా అనేక దేశాలు తమ విదేశ మారక ద్రవ్య నిల్వలలో అత్యధిక భాగాన్ని అమెరికా బాండ్ల రూపంలో భద్రపరచుకుంటున్నాయి. ప్రపంచంలో ద్రవ్యలోటు లేని ఏకైక దేశం అమెరికాయే గనుక ఆ దేశ బాండ్లు తమకు ఆర్థిక భద్రత సమకూరుస్తాయని ప్రపంచ దేశాలు భావిస్తున్నాయి. దురదృష్ట వశాత్తు తమకు ఎలాంటి లబ్ధిని సమకూర్చడం లేదని ట్రంప్‌ను గెలిపించిన అమెరికా ప్రజలు భావిస్తున్నారు. ఆయన ఏ ఉద్దేశ్యంతో ఈ సుంకాల యుద్ధం మొదలు పెట్టారో కానీ...అమెరికా అధ్యక్షుడుగా రెండోసారి గెలిచిన తరువాత డోనాల్డ్ ట్రంప్ నిర్ణయాలు, చర్యలు సంచలనం కలిగిస్తున్నాయి. వాటి పర్యవసానాలు సుదీర్ఘకాలం ప్రపంచాన్ని, ఆర్థిక వ్యవస్థను ప్రభావితం చేయనున్నాయి. దేశదేశాల నుంచి ప్రతిభావంతుల వలసలు అమెరికాకు నిలిచిపోతాయన్న ఆందోళనలను ట్రంప్ పట్టించుకోవడం లేదు. సరుకుల వాణిజ్యానికి గణనీయమైన విఘాతం కలుగుతుంది. సరఫరా చైన్ ఒడిదుడుకులు ఎదుర్కొంటుంది. ట్రంప్ విధానాల పర్యవసానాలను ఎదుర్కోవడంలో చాలా సంపన్న దేశాలు చాలా జాగ్రత్తగా వ్యవహరిస్తున్నాయి. ట్రంప్ ఏవో భ్రమలతో దబాయిస్తున్నారని అందరికీ అర్థమవుతుంది. అమెరికాలోకి దిగుమతి అవుతున్న సరుకులపై భారీ సుంకాలతో సంభవించే ధరల పెరుగుదలను అమెరికా ప్రజలు భరించలేరు. ద్రవ్యోల్బణం

పెచ్చరిల్లుతుంది. లక్షలాది ప్రజలు ఉద్యోగాలు కోల్పోయే ప్రమాదమున్నది. ట్రంప్ చర్యల కారణంగా అక్కడ ప్రస్తుతం నిత్యావసర వస్తువులు ధరలు అమాంతంగా పెరుగుతున్నాయి. ఇటువంటి పరిస్థితులను అమెరికా ప్రజలు సహించరు. అమెరికా ఫస్ట్ నినాదాన్ని స్వాగతిస్తూనే ట్రంప్ తీరును ఎండగడుతున్నారు. అమెరికన్లు కూడా ద్రవ్యోల్బణం తాకిడికి తీవ్రంగా గురవుతారు. ఇప్పటికే అమెరికా వ్యాప్తంగా అన్ని పెద్ద నగరాలలోను వేలాదిగా ప్రజలు వీధుల్లోకి వచ్చి ఆందోళనలు చేస్తున్నారు. ద్రవ్యోల్బణం, నిరుద్యోగిత పెరిగినప్పుడు ఈ ఆందోళనలు మరింత తీవ్రం కాక తప్పవు. అమెరికా ప్రజల ఆగ్రహావేశాలకు ట్రంప్ ఎలా ప్రతిస్పందిస్తారన్నది తెలియాల్సి ఉంది. అనవసరంగా తేనెతుట్టెను కదిపిన ట్రంప్, తనకూ పుతిన్‌కు పెద్దగా తేడా లేదని నిరూపించుకున్నారు. ఆధునిక యుద్ధాలు ప్రజల జీవన ప్రమాణాలను దెబ్బతీస్తాయని అనుభవంలోకి వచ్చింది. అమెరికా బాండ్లపై వడ్డీ రేట్ల తీరుతెన్నులను ఆయన తప్పక పరిగణనలోకి తీసుకోవలసి ఉంటుంది. ట్రంప్ సుంకాల దెబ్బను కొన్ని దేశాలు తీవ్రంగానే ప్రతిఘటిస్తున్నాయి. స్పందిస్తున్నాయి. ప్రతీకార సుంకాలను చైనా విధించింది. నీ బెదిరంపులను పట్టుకోబోమని తేల్చింది. కెనడా, యూరోప్ గట్టిగా ప్రతిఘటిస్తున్నాయి. సుంకాల సమరాన్ని అమెరికా అనివార్యం చేస్తే, చైనా వెనుకడుగు వేసే ప్రసక్తే లేదు.

# పర్యావరణ విధ్వంసం పట్టని ప్రజలు

**న్యూఢిల్లీ:** పర్యావరణ విధ్వంసంపై దృష్టి పెట్టకపోవడంతో భానుడు చెలరేగి పోతున్నాడు. ఎండ వేడిమి, వడ గాడ్పులతో ప్రజలు అల్లాడిపోతున్నారు. ఉత్తరభారతం అయితే క్రమంగా నిప్పుల కొలిమిలా తయారవుతోంది. గతంలో ఎప్పుడూ లేనంతగా ఈ యేడు చలికాలం వణికిస్తే.. ఎండాకాలం ఉడికిస్తోంది. ఇలాంటి విపరీత వాతావరణ పరిస్థితులకు మనం చేస్తున్న విధ్వంసం కారణమని గుర్తించడం లేదు. పాలకులతో పాటు.. ప్రజలు కూడా ఇందుకు బాధ్యులే. కొన్ని రోజులుగా క్రమంగా పెరుగుతున్న ఉష్ణోగ్రతలు రికార్డు స్థాయికి చేరుతున్నాయి. గాలిలో తేమ శాతం తగ్గిపోతోంది. మేఘాలు తొలగిపోయి పూర్తిగా పొడి వాతావరణం ఏర్పడడంతో సూర్యుని కిరణాలు నిటారుగా తాకుతుండ టంతో రేడియేషన్ పెరిగి భూమి బాగా వేడెక్కి ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. మే వరకు ఇదే పరిస్థితి కొనసాగ నుందని వాతావరణ శాఖ నిపుణులు చెబుతున్నారు. ఈ క్రమంలో పరిశుభ్రత, పారిశుద్ధ్యానికి పెద్దపీట వేయాల్సిఉంది. పర్యావరణ పరిరక్షణ తమ బాధ్యత కాదన్న రీతిలో ఉండడం వల్లనే చెట్లను నరికేస్తున్నా చోద్యం చూశారు. అందుకే ఏటా మొక్కలు నాటుతున్నా..భూగర్భ జలాలు ఇంకేలా చేస్తున్నా.. ఏయేటి

కాయేడు దేశంలో ఎండలు మండి పోతున్నాయి. ఇకపోతే ప్రస్తుత పరిస్తితులు చూస్తుంటే ఇదంతా మనకుగా మనం చేసుకున్న పర్యావరణ విధ్వంసానికి ప్రత్యక్ష నిదర్శనంగా చెప్పుకోవాలి. అడవులను నరకడం, కాంక్రీట్ జంగల్‌ను పెంచడం, మొక్కల పెంపకాన్ని విస్మరించడం, భూగర్భ జలాలను తోడేయడం, ఇసుకను తవ్వితీయడం వంటి అనేకానేక చర్యలు ఇందుకు కారణ మయ్యాయి. దీనికితోడు పర్యావరణ విధ్వంసానికి తోడ్పడే ప్లాస్టిక్ విపరీతంగా వినియోగిస్తున్నాం. ప్లాస్టిక్ ఎంతటి విధ్వంసం సృష్టిస్తుందో ఎండలను బట్టి అర్థం చేసుకోవచ్చు. ఏటా విధ్వంసం జరుగుతున్నా దానిని అడ్డుకునే కఠిన చర్యలను అవలంబించడం లేదు. ఎవరికి వారు మాకేంటి లే అన్న ధోరణిలో ఉన్నారు. ఇవే మనలను అనేకానేక రోగాలకు కారణం చేస్తున్నాయి. ప్రధానంగా గతంలో ఎన్నడూ లేని విధంగా మంచినీటి సమస్య కూడా తీవ్రం అయ్యింది. ఇలాగే మనం ముందుకు సాగితే దేశం ఎడారిగా మారుతుందనడంలో సందేహం లేదు. దశాబ్దాలుగా దేశంలో పర్యావరణ హితమైన చర్యలకు పాలకులు కట్టుబడకపోవడం వల్ల పచ్చదనం మాయమయ్యింది. పచ్చదనం అన్నది లేకుండా పల్లెల్లో ఉన్న చెట్లను ఎక్కడిక్కడ నరికి వేశారు. గతంలో ఇంటిముందు ఉండే చెట్లను కూడా డబ్బుకోసం అమ్ముకున్నారు. ఇప్పుడు చాలా గ్రామాల్లో కోతుల బెడద కారణంగా చెట్లను తెగనరికే స్తున్నారు. అందుకే తెలుగు రాష్ట్రాలు ఎండవేడిమికి అతలాకుతలం అవుతు న్నాయి. ఉష్ణోగ్రతలు రోజురోజుకూ పెరిగి పోతున్నాయి. మండే ఎండలకు తోడు రెండు రాష్ట్రాల్లోను తాగునీటికి కటకట ప్రారంభం అయింది. మూడునుంచి నాలుగు డిగ్రీలు సాధారణ ఉష్ణోగ్రతలకు అదనంగా నమోదవుతుండటంతో ప్రజలు బేజారెత్తుతున్నారు. ఉదయం నుండే మొదలవుతున్న ఎండవేడిమి సాయంత్రం అయినా ఎక్కడా తగ్గకపోవడం మరింత ఆందోళన కలిగిస్తోంది. ఏటా ఎండాకాలం బాధలను వానాకాలంటో గుర్తుంచుకోక పోవడం వల్ల మంచినీటి సమస్యలు పునరావృతం అవుతున్నాయి. తాగునీరు కాదుకదా రోజువారీ వాడకానికి సరిపడా నీటికి కూడా కటకట తప్పడం లేదు. ప్రధాన జలాశయాలు అడుగంటి పోవడంతో భూగర్భ జలాలు పాతాళానికి చేరుకున్నాయి. పాలకులు కూడా కఠినంగా చర్యలు తీసుకుని పర్యావరణ విధ్వంసాన్ని ఆపకపోతే రానున్న రోజులు మరింత భయంకరంగా ఉండడం ఖాయమని పర్యావరణ వేత్తలు హెచ్చరిస్తున్నారు. ఇంతకాలం మనం చేసిన విధ్వంసం కారణంగానే అన్ని ప్రాంతాల్లో సాధారణం కన్నా మించి ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. కనీసం ఒక్కొక్కరు ఒక్కో మొక్క నాటుతూ పోయినా కొంతయినా ఉపశమనం లభించేది. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోకపోతే వైరస్‌లు ఇకముందు కూడా దాడి చేస్తాయని గుర్తించాలి.

# ప్రైవేటుకు ఎయిర్‌పోర్టులు?..

## వచ్చే ఏడాది మార్చినాటికి అమ్మేయనున్న కేంద్రం!



విమానాశ్రయాల ప్రైవేటీకరణను మోదీ సర్కారు మళ్లీ మొదలుపెట్టింది. ప్రభుత్వ ఆస్తుల నగదీకరణ నుంచి పెద్ద ఎత్తున ఆదాయాన్ని పొందాలన్న లక్ష్యం పెట్టుకున్న కేంద్రం.. ఏకంగా వచ్చే ఏడాది మార్చికల్లా దేశంలోని 13 ఎయిర్‌పోర్టులను ప్రైవేట్‌పరం చేయాలని చూస్తున్నట్టు తెలుస్తున్నది.

విమానాశ్రయాల ప్రైవేటీకరణను మోదీ సర్కారు మళ్లీ మొదలుపెట్టింది. ప్రభుత్వ ఆస్తుల నగదీకరణ నుంచి పెద్ద ఎత్తున ఆదాయాన్ని పొందాలన్న లక్ష్యం పెట్టుకున్న కేంద్రం.. ఏకంగా వచ్చే ఏడాది మార్చికల్లా దేశంలోని 13 ఎయిర్‌పోర్టులను ప్రైవేట్‌పరం చేయాలని చూస్తున్నట్టు తెలుస్తున్నది. ఇప్పటికే పౌర విమానయాన మంత్రిత్వ శాఖ ఈ అంశాన్ని ఇంటర్-మినిస్టీరియల్ కన్సల్టేషన్‌లో ప్రస్తావనకు తీసుకొచ్చినట్టు కూడా చెప్తున్నారు.

జాతీయ నగదీకరణ ప్రణాళిక కింద 2022 నుంచి 2025 వరకు మొత్తం దేశవ్యాప్తంగా 25 ఎయిర్‌పోర్టులను ప్రైవేట్‌పరం చేయాలని కేంద్రం నిర్ణయించుకున్నది. వీటిలో భువనేశ్వర్, వారణాసి, అమృత్‌సర్, తిరుచ్చి, ఇండోర్, రాయ్‌పూర్, కాలికట్, కోయంబత్తూర్, నాగ్‌పూర్, పాట్నా, మధురై, సూరత్, జోధ్‌పూర్, రాంచీ, చెన్నై, విజయవాడ, రాజమండ్రి, వడోదర, భోపాల్, తిరుపతి, హుబ్లీ, ఇంపాల్, అగర్తల, డెహ్రాడూన్, ఉదయ్‌పూర్ ఉన్నాయి. ఈ క్రమంలోనే ముందుగా ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా బోర్డు (ఏఏఐ) 13 ఎయిర్‌పోర్టులను గుర్తించింది. దీంతో వీటి ప్రైవేటీకరణకు పౌర విమానయాన మంత్రిత్వ శాఖ కేబినెట్ అనుమతికి సిద్ధమైంది. అయితే మధ్యప్రదేశ్ ప్రభుత్వం.. రాయ్‌పూర్, ఇండోర్ విమానాశ్రయాల ప్రైవేటీకరణకు అభ్యంతరం వ్యక్తం చేసింది. దీంతో సదరు జాబితా 11 ఎయిర్‌పోర్టులకు తగ్గింది. ఈలోగా గత ఏడాది లోక్‌సభ ఎన్నికలు రావడంతో ప్రైవేటీకరణకు బ్రేక్ పడింది. కానీ మూడోసారి కేంద్రంలో బీజేపీ ప్రభుత్వమే కొలువుదీరడంతో ఇప్పుడిక మళ్లీ విమానాశ్రయాల ప్రైవేటీకరణపై సర్కారు పెద్దలు

> ప్రభుత్వ ఆస్తుల నగదీకరణ నుంచి పెద్ద ఎత్తున ఆదాయాన్ని పొందాలన్న లక్ష్యం పెట్టుకున్న కేంద్రం.. ఏకంగా వచ్చే ఏడాది మార్చికల్లా దేశంలోని 13 ఎయిర్‌పోర్టులను ప్రైవేట్‌పరం చేయాలని చూస్తున్నట్టు తెలుస్తున్నది.

దృష్టి సారించారు.

ఎయిర్‌పోర్టుల ప్రైవేటీకరణపై రాష్ట్రాల నుంచి గట్టిగానే విమర్శలు వస్తున్నాయి. లాభాల్లో ఉన్న విమానాశ్రయాలు ఈ దెబ్బతో నష్టాల్లోకి జారుకుంటాయని, ప్రైవేట్ రంగంలో కొన్ని బడా కార్పొరేట్ సంస్థల గుత్తాధిపత్యంలోకి దేశీయ విమానయాన పరిశ్రమ వెళ్లిపోతుందన్న వాదనలూ వినిపిస్తున్నాయి. ప్యాసింజర్లపై అనవసరపు చార్జీలు వచ్చిపడతాయని, పారదర్శకత లోపిస్తుందని అంటున్నారు. ముఖ్యంగా అదానీ గ్రూప్ కోసమే ఈ ప్రైవేటీకరణ తంతు అన్న ఆరోపణలూ వస్తున్నాయి. ఇక ఇప్పటికే వచ్చే ఆర్థిక సంవత్సరానికి (2025-26)గాను ఈ నెల 1న పార్లమెంట్‌లో ప్రకటించిన బడ్జెట్‌లో.. రాబోయే ఐదేండ్లలో ప్రభుత్వ ఆస్తులను అమ్మి రూ.10 లక్షల కోట్లను ఖజానాకు తరలించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్టు కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ స్పష్టం చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఎయిర్‌పోర్టుల ప్రైవేటీకరణ తిరిగి పట్టాలెక్కుతున్నది. ఇదిలావుంటే ప్రైవేటీకరణ ప్రక్రియలో భాగంగా తొలిసారి 6 పెద్ద ఎయిర్‌పోర్టులతో 7 చిన్న ఎయిర్‌పోర్టులను కలిపేయాలని భావిస్తున్నారు. వారణాసితో ఖుషీనగర్-గయా, అమృత్‌సర్‌తో కంగ్రా, భువనేశ్వర్‌తో తిరుపతి, రాయ్‌పూర్‌తో ఔరంగాబాద్, ఇండోర్‌తో జబల్‌పూర్, తిరుచిరాపల్లితో హుబ్లీ క్లబ్ చేయాలని చూస్తున్నారు.

# ఈ వృద్ధితో ఉద్యోగాలు పుట్టవ్



ఇటీవలికాలంలో బలహీనపడ్డ భారత ఆర్థిక వ్యవస్థ తిరిగి పుంజుకునే అవకాశాలు కనిపిస్తున్నాయని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) మాజీ గవర్నర్ రఘురామ్ రాజన్ అన్నారు. ఇప్పటికే అటు కేంద్ర ప్రభుత్వం, ఇటు ఆర్బీఐ, ఇంకోవైపు ఆయా రేటింగ్ ఏజెన్సీలు కూడా ఇదే అంచనాల్ని వ్యక్తం చేస్తున్న విషయం తెలిసిందే.

ఇటీవలికాలంలో బలహీనపడ్డ భారత ఆర్థిక వ్యవస్థ తిరిగి పుంజుకునే అవకాశాలు కనిపిస్తున్నాయని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) మాజీ గవర్నర్ రఘురామ్ రాజన్ అన్నారు. ఇప్పటికే అటు కేంద్ర ప్రభుత్వం, ఇటు ఆర్బీఐ, ఇంకోవైపు ఆయా రేటింగ్ ఏజెన్సీలు కూడా ఇదే అంచనాల్ని వ్యక్తం చేస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే ఈసారి జీడీపీ వృద్ధిరేటు అంచనాలను కూడా పెంచుతున్నాయి. అయితే ఈ అంచనాలు ఏమంత గొప్పగా లేవని రాజన్ పెదవి విరిచారు. ప్రస్తుతం చికాగో యూనివర్సిటీ బూత్ స్కూల్ ఆఫ్ బిజినెస్‌లో ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న రాజన్.. తాజాగా ఓ బ్లూంబర్గ్ టెలివిజన్ ప్రతినిధికి ఇంటర్వ్యూ ఇచ్చారు. ఈ సందర్భంగానే మాట్లాడుతూ.. దేశ జీడీపీ గాడినపడుతున్నదని ఆనందించాల్సిన అవసరం లేదని, ఇప్పుడున్న వృద్ధి అంచనాలు.. కొత్తగా జాబ్ మార్కెట్‌లోకి రాబోయే వాళ్లకు సరిపడా ఉద్యోగాలను సృష్టించలేవని తేల్చిచెప్పారు.

ఈ ఆర్థిక సంవత్సరం (2024-25) మూడో త్రైమాసికం (అక్టోబర్-డిసెంబర్)లో దేశ జీడీపీ వృద్ధిరేటు 6 శాతానికిపైగానే ఉంటుందన్న అంచనాలు విస్తృతంగా వస్తున్న సంగతి విదితమే. బ్లూంబర్గ్ సర్వేలో ఆర్థికవేత్తలు సైతం ఇదే చెప్పారు. జూలై-సెప్టెంబర్‌తో పోల్చితే (నాడు ఏడు త్రైమాసికాల కనిష్ఠ స్థాయిని తాకుతూ 5.4 శాతంగా నమోదైంది) ఇది ఎక్కువే. అయినప్పటికీ భారత్ ఇంకా మెరుగైన వృద్ధిరేటును సాధించవచ్చని రాజన్ అభిప్రాయపడ్డారు. ఇంకో 2 శాతం పెరిగి 8 శాతం స్థాయిని అందుకోవాలని, అప్పుడే ఏటా మార్కెట్‌లోకి వస్తున్న నిరుద్యోగ యువతకు తగ్గ ఉద్యోగావకాశాలను సృష్టించగలమని పేర్కొన్నారు. ప్రపంచంలోనే అత్యంత జనాభా కలిగిన భారత్‌కు ఇప్పుడున్న స్థాయి వృద్ధి సరికాదన్నారు. కాగా, ఈ శుక్రవారం అక్టోబర్-డిసెంబర్‌కుగాను దేశ జీడీపీ గణాంకాలు అధికారికంగా విడుదల కానున్నాయి.

మందగించిన దేశ జీడీపీ వృద్ధిరేటును పరుగులు పెట్టించేందుకు దాదాపు ఐదేండ్ల తర్వాత ఆర్బీఐ ఇటీవలి ద్రవ్యసమీక్షలో కీలక వడ్డీరేటును పావు శాతం కోత పెట్టినది తెలిసిందే. ఈ నెలారంభంలో కొత్త గవర్నర్ సంజయ్ మల్హోత్రా రెపో రేటును 6.50 శాతం నుంచి 6.25 శాతానికి తెచ్చారు. దీంతో ఆయా బ్యాంకులూ తమ రుణాలపై వడ్డీరేట్లను తగ్గిస్తున్నాయి. అయితే ఎకానమీని బలపర్చేందుకు ఈ నిర్ణయం ఒక్కటే చాలదని రాజన్ వ్యాఖ్యానించారు. యువతలో నైపుణ్యాభివృద్ధికి దోహదం చేసే చర్యలు కూడా తీసుకోవాల్సి ఉందన్నారు. ఉద్యోగావకాశాలు ఎంతగా పెరిగితే ఆర్థిక వ్యవస్థ కార్యకలాపాలు అంత గట్టిగా సాగుతున్నట్టవుతుందన్నారు.

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. తమ దేశంలోకి దిగుమతయ్యే వస్తు,సేవలపై అధిక సుంకాలను ప్రకటిస్తున్నది చూస్తూనే ఉన్నాం. ఈ కారణంగానే దేశీయ స్టాక్ మార్కెట్లు సైతం తీవ్ర ఒడిదొడుకులకు లోనవుతున్నాయి. అయితే ఈ సుంకాలపై రాజన్ స్పందిస్తూ.. అమెరికాతో సత్సంబంధాలు లాభదాయకమని, ఆ దేశం నుంచి చమురు, రక్షణపరమైన కొనుగోళ్లను పెంచడం మంచిదని అభిప్రాయపడ్డారు. అలాగే చాలా వస్తూత్పత్తులపై భారత్ సుంకాలను తగ్గించే వీలుందన్నారు. నిజానికి దీనివల్ల దేశ వృద్ధిరేటు ప్రగతికి వచ్చే నష్టమేమీ లేదన్న ఆయన.. పైగా పరిశ్రమలో పోటీ వాతావరణం నెలకొంటుందని, అది మంచిదేనని వ్యాఖ్యానించారు. ఇక ఆర్బీఐ గవర్నర్‌గా 2013 నుంచి 2016 వరకు రాజన్ పనిచేశారు.



# ఎట్టకేలకు లాభాల్లోకి సూచీలు

దేశీయ స్టాక్ మార్కెట్లు ఎట్టకేలకు లాభాల్లోకి మళ్లాయి. వరుసగా ఐదు రోజులుగా పతనమైన సూచీలకు ఫైనాన్షియల్, ఎఫ్ఎంసీజీ షేర్ల నుంచి లభించిన మద్దతుతో తిరిగి కోలుకున్నాయి. ఇంట్రాడేలో 300 పాయింట్లకు పైగా లాభపడిన 30 షేర్ల ఇండెక్స్ సూచీ సెన్సెక్స్ చివరకు మార్కెట్ ముగిసే సమయానికి 147.71 పాయింట్ల లాభంతో 74,602 వద్ద నిలిచింది. దేశీయ స్టాక్ మార్కెట్లు ఎట్టకేలకు లాభాల్లోకి మళ్లాయి. వరుసగా ఐదు రోజులుగా పతనమైన సూచీలకు ఫైనాన్షియల్, ఎఫ్ఎంసీజీ షేర్ల నుంచి లభించిన మద్దతుతో తిరిగి కోలుకున్నాయి. ఇంట్రాడేలో 300 పాయింట్లకు పైగా లాభపడిన 30 షేర్ల ఇండెక్స్ సూచీ సెన్సెక్స్ చివరకు మార్కెట్ ముగిసే సమయానికి 147.71 పాయింట్ల లాభంతో 74,602 వద్ద నిలిచింది. మరో సూచీ నిఫ్టీ మాత్రం వరుసగా ఆరోరోజూ నష్టపోయింది. 5.80 పాయింట్లు కోల్పోయి 22,547.55 వద్దకు జారుకున్నది. ఫార్మా, మెటల్, ఐటీ రంగ షేర్లు తీవ్ర ఒత్తిడికి గురికావడంతో సూచీ తగ్గుముఖం పట్టింది. మార్కెట్లో మహీంద్రా అండ్ మహీంద్రా 2.61 శాతం పెరిగి టాప్ గెయినర్‌గా నిలిచింది. జొమాటో, నెస్లె, బజాజ్ ఫిన్‌సర్వ్, మారు తి, టైటాన్ షేర్లు లాభాల్లో ముగిశాయి. కానీ, సన్ ఫార్మా, పవర్ గ్రిడ్, టీసీఎస్, టెక్ మహీంద్రా, ఏషియన్ పెయింట్స్, టాటా మోటర్స్ షేర్లు నష్టపో యాయి. గత ఐదు సెషన్లలో సెన్సెక్స్ 1,542.45 పాయింట్లు లేదా 2 శాతం నష్టపోయిన విషయం తెలిసిందే.

# తులం ధర ఎంతకు చేరిందంటే..?

రూపాయి పతనం నేపథ్యంలో వరుసగా రెండోరోజూ బంగారం ధర పెరిగింది. పసిడి ధర రూ.250 పెరగడంతో తులం ధర రూ.89,350కి చేరుకుందని ఆల్ ఇండియా సరాఫా అసోసియేషన్ పేర్కొంది. ఇక 22 క్యారెట్ల గోల్డ్ రూ.250 పెరిగి పది గ్రాములకు రూ.88,950కి చేరుకుంది. ఇక వెండి ధరలు మాత్రం రూ.500 తగ్గి కిలోకు రూ.99,500 పలుకుతున్నది. రూపాయి పతనం నేపథ్యంలో వరుసగా రెండోరోజూ బంగారం ధర పెరిగింది. పసిడి ధర రూ.250 పెరగడంతో తులం ధర రూ.89,350కి చేరుకుందని ఆల్ ఇండియా సరాఫా అసోసియేషన్ పేర్కొంది. ఇక 22 క్యారెట్ల గోల్డ్ రూ.250 పెరిగి పది గ్రాములకు రూ.88,950కి చేరుకుంది. ఇక వెండి ధరలు మాత్రం రూ.500 తగ్గి కిలోకు రూ.99,500 పలుకుతున్నది. డాలర్ ఇండెక్స్ పెరుగుల కారణంగా వెండి ధర తగ్గిందని మెహతా ఈక్విటీస్ లిమిటెడ్ కమోడిటీస్ వైస్ ప్రెసిడెంట్ రాహుల్ కలాంత్రి పేర్కొన్నారు. ట్రంపు సుంకాల భయాలు, ఒత్తిడి కారణంగా ప్రపంచ ఈక్విటీ మార్కెట్లు సైతం ఇబ్బందులుపడుతున్నాయి. అయితే, యూఎస్ ట్రెజరీ దిగుబడిలో తిరోగమనం వెండి ధరలు పెరుగుదల తక్కువగానే ఉండవచ్చని అంచనా. వాణిజ్య సుంకాలపై అనిశ్చితి మధ్య.. యూఎస్ డాలర్‌తో పోలిస్తే మంగళవారం రూపాయి 51 పైసలు తగ్గి రూ.87.23 వద్ద ముగిసింది. మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ (%వీజశ%)లో ఫ్యూచర్స్ ట్రేడింగ్‌లో ఏప్రిల్ డెలివరీకి సంబంధించిన బంగారం కాంట్రాక్ట్ ధర 10 గ్రాములకు రూ.275 పెరిగి రూ.86,459కి చేరుకుంది. అదే సమయంలో కామెక్స్ బంగారం 2,930 నుంచి 2,955 మధ్య ట్రేడయ్యింది. మరోవైపు మార్చి డెలివరీకి సంబంధించిన వెండి ఫ్యూచర్స్ కమోడిటీ ఎక్స్ఛేంజ్‌లో కిలోకు రూ.241 పెరిగి రూ.95,330కి చేరుకుంది. హెచ్‌డీఎఫ్‌సీ సెక్యూరిటీస్ సీనియర్ కమోడిటీ అనలిస్ట్ సౌమిల్ గాంధీ మాట్లాడుతూ.. మంగళవారం విడుదల కానున్న సీబీ కన్స్యూమర్ కాన్ఫిడెన్స్ ఇండెక్స్, రిచ్‌మండ్ మాన్యుఫ్యాక్చరింగ్ ఇండెక్స్‌తో సహా స్థూల డేటా.. బులియన్ ధరలకు దిశానిర్దేశం చేసే యూఎస్ ఫెడరల్ రిజర్వ్‌లోని కొంతమంది సభ్యుల ప్రసంగాల కోసం వ్యాపారులు ఎదురు చూస్తున్నారన్నారు. దేశంలోని వివిధ నగరాల్లోని ధరలను పరిశీలిస్తే.. చెన్నైలో 22 క్యారెట్స్ గోల్డ్ రూ.80,750 ఉండగా.. 24 క్యారెట్స్ పసిడి ధర రూ.88,090 ధర పలుకుతున్నది. ముంబయిలో 22 క్యారెట్స్ బంగారం రూ.80,750 ఉండగా.. 24 క్యారెట్ల పుత్తడి రూ.88,090 ధర ఉన్నది.

# కుప్పకూలిన ఆర్మీ విమానం.. 46 మంది సైనికులు దుర్మరణం



సైనికులతో వెళ్తున్న విమానం కుప్పకూలిపోయింది. ఎయిర్‌బేస్ నుంచి టేకాఫ్ అయిన కొద్దిసేపటికే ఆ విమానం.. జనావాసాల మధ్య కూలింది. ఈ ఘటనలో 46 మంది సైనికులు ప్రాణాలు కోల్పోయారు. ఇంకా స్థానికులు కూడా చనిపోయినట్లు అధికార వర్గాలు తెలిపాయి. ఈ ప్రమాదంలో పలువురు గాయపడ్డారు. అయితే గాల్లోకి ఎగిరిన ఆర్మీ విమానం.. ఎందుకు కూలిపోయింది అనేది ఇంకా అంతుచిక్కడం లేదు. సూడాన్‌లో ఘోర విమాన ప్రమాదం చోటు చేసుకుంది. ఆర్మీ విమానం కూలిపోయింది. వైమానిక స్థావరం నుంచి బయలుదేరిన విమానం టేకాఫ్ అయిన కాసేపటికే కూలిపోవడం గమనార్హం. ఇక ఈ ఘోర విమాన ప్రమాదంలో ఆ విమానంలో ప్రయాణిస్తున్న 46 మంది జవాన్లు మృతి చెందారు. అంతేకాకుండా ఆ విమానం ఇళ్ల మధ్యలో కుప్పకూలిపోవడంతో స్థానిక ప్రజలు కూడా ప్రాణాలు కోల్పోయారు. దాదాపు 10 మందికిపైగా గాయాలపాలైనట్లు సూడాన్ అధికారులు వెల్లడించారు. సహాయక చర్యలు కొనసాగుతుండగా.. మృతుల సంఖ్య అంతకంతకూ పెరుగుతున్నట్లు తెలిపారు.

మంగళవారం సూడాన్‌లోని వాడి సయిద్నా వైమానిక స్థావరం నుంచి ఓ ఆర్మీ విమానం టేకాఫ్ అయింది. అయితే కొద్దిసేపటి తర్వాత ఆ విమానం రాడార్ నుంచి సిగ్నల్స్ కట్ అయిపోయాయి. ఈ క్రమంలోనే ప్రజలు నివసించే ప్రాంతాల్లో కూలిపోయింది. ఈ ఘటనలో విమానంలో వెళు_న్న 46 మంది సైనికులు ప్రాణాలు విడిచారు. అంతేకాకుండా విమానం కూలిపోవడంతో అక్కడ ఉన్న స్థానికులు కూడా కొందరు మరణించారు. ఇక ఈ ఘటనలో 10 మందికి పైగా గాయపడినట్లు సూడాన్ అధికారులు బుధవారం వెల్లడించారు. అయితే ఈ ప్రాంతంలో సహాయక చర్యలు కొనసాగుతున్నట్లు అధికారులు వివరించారు. శిథిలాల కింద చిక్కుకున్న వారిని బయటికి తీస్తున్నట్లు తెలిపారు. దీంతో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశాలు ఉన్నాయని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. అయితే ఈ సైనిక విమానం ఎలా కూలిపోయింది.. అసలు ఈ ప్రమాదానికి గల కారణాలు ఏంటి అనేది మాత్రం ఇంకా తెలియరాలేదు. మరోవైపు.. ఈ ఘటనపై దర్యాప్తు కొనసాగుతోందని అధికారులు తెలిపారు.

ఇక సూడాన్‌లో గత కొంత కాలంగా అంతర్యుద్ధం కొనసాగుతోంది. సూడాన్‌పై పట్టు సాధించడం కోసం సూడాన్ సైన్యం, పారామిలిటరీ ర్యాపిడ్ సపోర్ట్ ఫోర్స్ మధ్య జరుగుతున్న అంతర్యుద్ధం ఇటీవలి కాలంలో మరింత తీవ్రరూపం దాల్చింది. ఈ నేపథ్యంలోనే న్యాలా ప్రాంతంలో ఇటీవల ఒక సైనిక విమానాన్ని కూల్చివేసినట్లు దార్ఫర్ పశ్చిమ ప్రాంతాన్ని పాలిస్తున్న ర్యాపిడ్ సపోర్ట్ ఫోర్స్-ఆర్ఎస్ఎఫ్ ప్రకటించింది. అయితే ప్రస్తుతం జరిగిన విమాన ప్రమాదానికి.. సూడాన్ అంతర్యుద్ధానికి ఏదైనా సంబంధం ఉందా అని సూడాన్ అధికారులు విచారణ జరుపుతున్నారు. గతంలో లాగే ఈ సైనిక విమానాన్ని కూడా ఆర్ఎస్ఎఫ్ కూల్చివేసిందా అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు.



# ప్రభుత్వ చాట్ టూల్‌లో గలీజు పనులు.. 100 మందికిపై నిఘా అధికారులపై వేటు!

కీలక ప్రభుత్వ సమాచార మార్పిడి కోసం నిర్దేశించిన టూల్‌ను కొందరు నిఘా అధికారులు అశ్లీల మేసేజ్‌లు చాటింగ్ కోసం వేదికగా మార్చుకున్న వ్యవహారం వెలుగులోకి వచ్చింది. ఓ సామాజిక హక్కుల కార్యకర్త ఈ భాగోతాన్ని బయటపెట్టారు. దీంతో ఉన్నతాధికారులు తీవ్రంగా స్పందించారు. వెంటనే అటువంటి అధికారులు గుర్తించాలని ఆదేశాలు జారీచేసిన ఎన్ఎస్ఏ డైరెక్టర్.. చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రస్తుతం అగ్రరాజ్యం అమెరికాలో సంచలనంగా మారిన ఈ వ్యవహారంపై దర్యాప్తునకు ఆదేశించారు.

అతి ముఖ్యమైన సమాచార మార్పిడి కోసం నిర్దేశించిన చాట్ టూల్‌ను అసభ్యకరమైన మెసేజ్‌లు పంపుకునే వేదికగా మార్చుకున్నారనే ఆరోపణలపై 100 మందికిపై ఇంటెలిజెన్స్ అదికారులపై వేటు వేసేందుకు అమెరికా నేషనల్ సెక్యూరిటీ ఏజెన్సీ డైరెక్టర్ తులసీ గబ్బార్డ్ సిద్ధమయ్యారు. అతి సున్నితమైన అంశాలను చర్చించేందుకు వినియోగించే ప్రభుత్వ ఇంటెలిజెన్స్‌కు సంబంధించిన చాట్ టూల్‌లో కొందరు అధికారులు అసభ్యకరమైన సందేశాలను పంపుకుంటున్నట్టు అధికారులు ఇటీవల గుర్తించారు. ఇటువంటి అధికారులపై చర్యలు తీసుకుంటున్నట్లు ఫ్యాక్స్ న్యూస్‌కి ఇచ్చిన ఇంటర్వ్యూలో తులసీ గబ్బార్డ్ వెల్లడించారు.

'చాట్‌టూల్‌లో అభ్యంతరకరమైన మేసేజ్‌లు పంపిన 15 ఏజెన్సీలకు చెందిన 100 మందికి పైగా అధికారులపై చర్యలు తీసుకుంటున్నాం.. వారి భద్రతా క్లియరెన్స్‌ను సైతం తొలగించాలని ఆదేశించాం.. ఇది భద్రతా విభాగం నమ్మకాన్ని, వృత్తిపరమైన నియమాలను ఉల్లంఘించడమే.. ట్రంప్ యంత్రాంగంలో ఇది ఆరంభం మాత్రమే.. క్షేత్రస్థాయిలో అవినీతిని నిర్మూలించి వ్యవస్థను శుభ్రం చేస్తాం.. తిరిగి నమ్మకాన్ని తీసుకొస్తాం' అని ఆమె వ్యాఖ్యానించారు. ఈ అసభ్యకరమైన చాటింగ్‌లో పాల్గొన్న అధికారులను శుక్రవారంలోగా గుర్తించాలని తులసీ గబ్బార్డ్ జారీ చేసిన ఉత్తర్వుల కాపీని ఎన్ఎస్ఏ కార్యాలయ ప్రతినిధి ఎక్స్ (ట్విట్టర్)లో పోస్టు చేశారు. అటు, ప్రభుత్వ చాట్ టూల్‌ను కొందరు అధికారులు దుర్వినియోగం చేయడాన్ని సహించేది లేదని ఎన్ఎస్ఏ స్పష్టం చేసింది. వారిని విధుల నుంచి తొలగించేలా చర్యలు తీసుకుంటున్నట్లు ఎన్ఎస్ఏ, డీఎన్ఐలు ఎక్స్‌లో పేర్కొన్నాయి. కాగా, చాట్ టూల్‌లో అసభ్యకరమైన మేసేజ్‌లు పంపుతున్న విషయాన్ని తొలుత హక్కుల కార్యకర్త క్రిస్టోఫర్ రూఫో గుర్తించారు. ట్రాన్స్ జెండర్‌లకు చెందిన మెసేజ్‌లు ప్రభుత్వ చాట్‌టూల్ ఇంటర్‌లింక్‌లో కనిపించినట్లు 'సిటీ జర్నల్'లో రూఫో పేర్కొన్నారు. ఈ వ్యవహారం వెలుగులోకి రావడంతో తులసీ గబ్బార్డ్ స్పందంచారు. మరోవైపు, బైడెన్ హయాంలో సీఐఏ, ఎన్ఎస్ఏలోని వైవిధ్య కార్యక్రమాల్లో పనిచేసిన ఉద్యోగులను తొలగిస్తూ జారీచేసిన ఉత్తర్వులను ఫెడరల్ జడ్జ్ తాత్కాలికంగా నిలిపివేశారు. దీనిపై గురువారం తీర్పు వెలువడే అవకాశం ఉంది. ఈ ఉత్తర్వులను సవాల్ చేస్తూ పలువురు ఉద్యోగులను వేర్వేరు కోర్టుల్లో వ్యాజ్యాలు దాఖలు చేశారు.

> ట్రంప్ యంత్రాంగంలో ఇది ఆరంభం మాత్రమే.. క్షేత్రస్థాయిలో అవినీతిని నిర్మూలించి వ్యవస్థను శుభ్రం చేస్తాం.. తిరిగి నమ్మకాన్ని తీసుకొస్తాం' అని ఆమె వ్యాఖ్యానించారు. ఈ అసభ్యకరమైన చాటింగ్‌లో పాల్గొన్న అధికారులను శుక్రవారంలోగా గుర్తించాలని తులసీ గబ్బార్డ్ జారీ చేసిన ఉత్తర్వుల కాపీని ఎన్ఎస్ఏ కార్యాలయ ప్రతినిధి ఎక్స్ (ట్విట్టర్)లో పోస్టు చేశారు. అటు, ప్రభుత్వ చాట్ టూల్‌ను కొందరు అధికారులు దుర్వినియోగం చేయడాన్ని సహించేది లేదని ఎన్ఎస్ఏ స్పష్టం చేసింది.

# నిర్భయ తరహా ఘటన.. బస్సులో మహిళపై అత్యాచారం..

ఆర్టీసీ బస్సులోనే మహిళపై అత్యాచారానికి ఓ దుండగుడు తెగబడ్డాడు. అది కూడా పోలీస్ స్టేషన్‌కు కూతవేటు దూరంలోనే ఈ దారుణం చోటు చేసుకోవడం గమనార్హం. ఢిల్లీలో నిర్భయ తరహాలోనే బస్సులో మహిళపై అత్యాచారం చేసిన ఘటన.. రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర దుమారం రేపుతోంది. దీనిపై స్పందించిన డిప్యూటీ సీఎం.. నిందితుడికి ఉరిశిక్షే సరైందని పేర్కొన్నారు. నిందితుడిని త్వరలోనే పట్టుకుంటామని సీఎం తెలిపారు. ఇక ఈ ఘటనతో ప్రభుత్వంపై ప్రతిపక్షాలు తీవ్రంగా మండిపడుతున్నాయి.

మహారాష్ట్రలోని పూణే నగరంలో ఘోరం చోటు చేసుకుంది. పోలీస్ స్టేషన్‌కు 100 మీటర్ల దూరంలోనే ఆగి ఉన్న ఆర్టీసీ బస్సులో ఓ మహిళపై అత్యాచారం జరిగింది. ఈ ఘటన మహారాష్ట్రలో సంచలనంగా మారింది. రద్దీగా ఉండే బస్టాండ్ పక్కనే ఈ దారుణం చోటు చేసుకోవడంతో ప్రభుత్వం తీరుపై ప్రతిపక్షాలు తీవ్ర స్థాయిలో విరుచుకుపడుతున్నాయి. మహారాష్ట్రలో శాంతి భద్రతలు క్షీణించాయంటూ మండిపడుతున్నాయి. దీంతో ఈ అత్యాచార ఘటన కాస్తా రాజకీయ రంగు పులుముకుంది. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు.. సీసీటీవీ ఫుటేజీ ఆధారంగా నిందితుడిని గుర్తించారు. త్వరలోనే ఆ నిందితుడిని పట్టుకుంటామని మహారాష్ట్ర ప్రభుత్వం చెబుతోంది.

పూణేలోని నిత్యం రద్దీగా ఉండే స్వర్‌గేట్ బస్టాండ్‌లో ఈ ఘటన జరిగింది. సతారా జిల్లాలోని ఫల్తానా ప్రాంతానికి చెందిన ఓ మహిళ.. పూణేలోని ఇళ్లలో పని చేసుకుని జీవనం సాగిస్తూ ఉంటుంది. ఈ క్రమంలోనే మంగళవారం తెల్లవారుజామున ఆమె స్థానికంగా ఉన్న పోలీస్ స్టేషన్‌కు 100 మీటర్ల దూరంలో ఉన్న స్వర్‌గేట్ బస్టాండ్‌లో బస్సు కోసం వేచిచూస్తోంది. ఈ క్రమంలోనే ఆమెను గమనించిన ఓ వ్యక్తి.. అక్కడికి వచ్చి.. బస్సు ముందు ఉందంటూ తీసుకెళ్లాడు. అక్కడ అంతా చీకటిగా ఉండగా.. బస్సులో ప్రయాణికులు నిద్రపోతున్నారని.. అందుకే లైట్లు ఆన్ చేయలేదని మహిళను నమ్మించాడు. దీంతో అది నమ్మిన ఆ మహిళ బస్సు ఎక్కగానే.. వెంటనే లోపలికి చేరుకున్న ఆ వ్యక్తి డోర్ వేసి.. ఆ మహిళపై అత్యాచారానికి ఒడిగట్టాడు.

ఆ దారుణం తర్వాత.. బయటికి వచ్చి మరో బస్సు ఎక్కిన ఆ మహిళ.. తనపై జరిగిన అత్యాచార ఘటన గురించి తన స్నేహితురాలికి చెప్పింది. దీంతో ఆ విషయం కాస్తా వెలుగులోకి వచ్చింది. అనంతరం బాధితురాలు పక్కనే ఉన్న పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేసింది. వెంటనే రంగంలోకి దిగిన పోలీసులు అక్కడ ఉన్న సీసీటీవీ ఫుటేజ్‌ను పరిశీలించారు. వాటి ఆధారంగా నిందితుడు 36 ఏళ్ల దత్తాత్రేయ రాందాస్‌గా గుర్తించారు. గతంలో దత్తాత్రేయ రాందాస్ పలు కేసుల్లో నిందితుడిగా ఉన్నట్లు పోలీసులు పేర్కొన్నారు. దీంతో అతడిని పట్టుకునేందుకు 8 స్పెషల్ టీమ్స్‌ను ఏర్పాటు చేశారు.



ఇక ఈ ఘటనపై మహారాష్ట్ర డిప్యూటీ సీఎం అజిత్ పవార్ స్పందించారు. ఒక ఆడబిడ్డకు ఇలా జరగడం దురదృష్టకరమని.. పేర్కొన్నారు. నేరస్థుడికి ఉరి శిక్ష వేయడమే సరైందని పేర్కొన్నారు. ఆ వ్యవహారాన్ని స్వయంగా పరిశీలించి దర్యాప్తు చేయాలని.. నిందితుడిని వెంటనే అరెస్ట్ చేయాలని పూణే పోలీస్ కమిషనర్‌కు అజిత్ పవార్ ఆదేశాలు ఇచ్చారు. మరోవైపు.. ఈ ఘటనపై స్పందించిన మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ దీన్ని తీవ్రంగా పరిగణించి పోలీసులను ఆదేశించారు. త్వరలోనే నిందితుడిని పట్టుకుంటామని ట్వీట్ చేశారు. ఇక ఈ ఘటనపై మహారాష్ట్రలోని ప్రతిపక్షాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాయి. పూణేలో శాంతి భద్రతలు క్షీణించాయని.. రోజురోజుకూ నేరాలు పెరిగిపోతున్నాయని మండిపడ్డాయి. మహారాష్ట్ర ప్రజలకు రక్షణ కల్పించడంలో దేవేంద్ర ఫడ్నవీస్ నేతృత్వంలోని మహాయుతి ప్రభుత్వం విఫలమైందంటూ ఆరోపించాయి. ప్రమాదం జరిగిన బస్టాప్ వద్ద శివసేన (యూబీటీ) నేతలు నిరసనలు వ్యక్తం చేశారు. పోలీస్ స్టేషన్ సమీపంలోనే ఇలాంటి దారుణం జరిగిందని.. చట్టం పట్ల కొందరికి భయం లేకుండా పోయిందని పేర్కొన్నాయి. మహిళకు అన్యాయం జరుగుతుంటే పట్టించుకోలేదని.. పూణేలో నేరాలను అరికట్టడంలో హోంశాఖ విఫలమైందని ఎన్సీపీ (ఎస్పీ) ఆరోపించింది.

# పెద్దవారికి థైరాయిడ్ ఉంటే..



ఈ రోజుల్లో థైరాయిడ్ సమస్యతో బాధపడేవారి సంఖ్య ఎక్కువవుతోంది. వృద్ధుల్లోనూ థైరాయిడ్ సమస్య ఎదురవుతోంది. వయస్సు మీద పడినవారిలో ఎక్కువగా హైపోథైరాయిడి జం వచ్చే అవకాశం ఉంది. వృద్ధుల్లో థైరాయిడ్ హార్మోన్ మోతాదులు తగ్గుతుంది, ఇది వయసుతో పాటు నెమ్మదిగా ఎక్కువవుతుంది కూడా. అయితే, చాలా మందికి హైపోథైరా యిడిజం ఉన్నట్లు తెలియదు. లక్షణాలు సరిగ్గా కనిపించకపోవ డం, వేరే అనారోగ్యాల కారణంగా.. హైపోథైరాయిడిజం ఉందని తెలుసుకోలేరు. థైరాయిడ్ హార్మోన్ మోతాదులు తగ్గితే.. శరీరంలో అవయవాల పనితీరు నెమ్మదిస్తుంది. థైరా యిడ్ హార్మోన్ విడుదల తక్కువైతే.. జ్ఞాపకశక్తి తగ్గిపోవచ్చు, చర్మం పొడిబారటం, మలబద్ధకం, బరువు పెరగడం వంటి సమస్యలు ఎదురవుతాయి. వృద్ధుల్లో హైపోథైరాయిడిజమ్ లక్షణాలు ఎలా ఉంటాయో ఈ స్టోరీలో చూద్దాం. కీళ్లు, కండరాలు నొప్పులు.. వయస్సు మీద పడేకొద్దీ.. కీళ్లు, కండరాల నొప్పులు రావడం సహజం అయితే, శరీరంలో థైరాయిడ్ స్థాయిలు తగ్గినా.. కీళ్లు, కండరాల నొప్పులు వచ్చే అవకాశం ఉంది. . హైపోథైరాయిడిజమ్‌లో జీవక్రియ నెమ్మదిస్తుంది, దీంతో ఒంట్లో నీరు ఎక్కువవుతుంది. ఇది కీళ్లు, కండరాల నొప్పులకు దారితీస్తుంది. ముఖ్యంగా కాళ్లలోని పెద్ద కండరాల నొప్పులు వచ్చే ప్రమాదం ఉంది. కొలెస్ట్రాల్ పెరుగుతుంది.. థైరాయిడ్ హార్మోన్లు మోతాదు తక్కువైతే.. శరీరం కొలెస్ట్రాల్‌ను విడగొట్టలేదు. చెడ్డ కొలెస్ట్రాల్‌ను తొలగించలేదు. దీంతో రక్తంలో కొలెస్ట్రాల్ మోతాదులు పెరిగిపోతాయి. మలబద్ధకం.. శరీరంలో థైరాయిడ్ హార్మోన్ హార్మోన్లు పడిపోతే.. మలబద్ధకం సమస్య ఎదురయ్యే అవకాశం ఉంది. థైరాయిడ్ హార్మోన్ తక్కువైతే.. శరీరంలో పేగు కదలకలు మందగిస్తాయి. దీని కారణంగా స్టీల్ మూవ్‌మెంట్ తక్కువగా ఉంటుంది.గుండె సమస్యలు.. హైపోథైరాయిడిజమ్ వల్ల రక్తం పరిమాణం తగ్గుతుంది. గుండె కండర సంకోచాలు బలహీనమవుతాయి. గుండె వేగం నెమ్మదిస్తుంది. ఇవన్నీ గుండె సమస్యలకు దారితీస్తాయి. గుండె పంపింగ్ సామర్థ్యం తగ్గితే నీరసం ఆవహిస్తుం టుంది. నెమ్మదిగా నడుస్తుంటారు. సమస్య మరింత తీవ్రమైతే ఊపిరితిత్తుల్లో, కాళ్లలో నీరు చేరుతుం ది. ఇది ఆయాసం, కాళ్ల వాపులకు దారితీ స్తుంది. మానసిక సమస్యలు.. థైరాయిడ్ పనితీరు తగ్గితే.. కుంగుబాటు (డిప్రెషన్)కు దారితీస్తుంది. కొందరు భ్రాంతులకూ లోనవుతుంటారు. మతిమరుపు.. జ్ఞాపకశక్తి తగ్గటం, ఏకాగ్రత కుదరకపోవటం, నిర్ణయాలు సరిగా తీసుకోలేకపో వటమూ హైపోథైరాయిడిజమ్ లక్షణాలు కావొచ్చు. ఎందుకంటే మెదడు పనితీరు, విషయగ్రహణ, మానసిక స్థితి తీరుతెన్నుల్లో థైరాయిడ్ హార్మోన్లు కీలక పాత్ర పోషిస్తాయి. ఇవి తగ్గిపోతే వీటి పనితీరూ మారిపోతుంది.

# రక్తంలో కొలెస్ట్రాల్ తగ్గాలంటే...




రక్తంలో కొలెస్ట్రాల్ స్థాయిలు పెరిగితే స్ట్రోక్స్, గుండెపోటు వంటి సమస్యలు వస్తాయి. శరీరానికి ఆరోగ్యకరమైన కొవ్వు అవసరం. కానీ, ఆ కొవ్వుని సరైన స్థాయిలో ఉంచుకోవాలి. శరీరంలోని కొవ్వుని కరిగించడంలో వాము హెల్ప్ చేస్తుంది. దానిని ఎలా తీసుకోవాలో తెలుసుకోండి. రక్తంలో కొవ్వు.. కొవ్వు అనేది రక్తం, కణాల్లో కనిపించే మైనపు పదార్థం. శరీరంలోని కొవ్వుని కాలేయం ఎక్కువగా వాడుతుంది. మిగిలినది మనం తినే ఆహారం నుండి వస్తుంది. శరీరానికి కొవ్వు అవసరం. ఇది శరీరంలో విటమిన్ డి, హార్మోన్లు, ద్రవాలను తయారుచేస్తాయి. శరీర అవయవాల పనితీరుకు హెల్ప్ చేస్తుంది. కానీ, ఎక్కువ అయితే మంచిది కాదు. శరీరంలో ఇది చాలా ఎక్కువగా ఉంటే ఎల్‌డిఎల్ కొలెస్ట్రాల్ పెరుగుతుంది. ఇది ఎక్కువ రోజులు కొనసాగితే గుండెలోని ధమనులకి మంచిది కాదు. దీని వల్ల గుండె జబ్బులు, స్ట్రోక్ ప్రమాదాన్ని పెంచుతుంది. అందుకే కొవ్వు స్థాయిని అదుపు చేయాలి. సహజంగా కొవ్వుని కంట్రోల్ చేసేందుకు వాము హెల్ప్ చేస్తుంది. వాములో పోషకాలు.. వాములో నియాసిన్, థయామిన్, సోడియం, ఫాస్పరస్, పొటాషియం, ప్రోటీన్, జింక్, ఐరన్, ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్, సోడియం, ఫొలేట్, విటమిన్ ఎ, మెగ్నీషియం, కాల్షియం వంటి విటమిన్స్, మినరల్స్ ఉన్నాయి. ఇందులో కొవ్వు ఆమ్లాలు, ఫైబర్, ప్రోటీన్స్, కార్బోహైడ్రేట్స్, యాంటీ ఆక్సిడెంట్స్ కూడా ఉన్నాయి. ఇందులో ముఖ్యమైన నూనె ఉంటుంది. కొవ్వుని ఎలా తగ్గిస్తుంది.. వాములోని ఫైబర్, ఫ్యాటీ యాసిడ్స్ ఆరోగ్యకరమైన కొలెస్ట్రాల్‌కి హెల్ప్ చేస్తాయి. ఇది ఆహారానికి రుచిని ఇస్తుంది. ముఖ్య పోషకాల స్టోర్ హౌస్. ఆయుర్వేదం వామును ఎక్కువగా సిఫార్సు చేస్తుంది. వాములో యాంటీ హైపర్లిపిడెమిక్ లక్షణాలు ఉన్నాయి. ఇవి కొలెస్ట్రాల్‌ని కంట్రోల్ చేస్తాయి. ఎలా తీసుకోవాలి.. వాము మంచిదే అయినప్పటికీ, ఎక్కువగా తీసుకోకూడదు. వాముని వంటలో వాడుతుంది. ఓ గ్లాస్ నీటిలో ఓ టీ స్పూన్ లేదా ఐదు గ్రాముల వాము వేసి స్టౌ ఆఫ్ చేయండి. కొన్ని నిమిషాలు అలానే మరిగించాలి. ఆ తర్వాత గోరువెచ్చగా ఉన్నప్పుడే తాగాలి. దీనిని నానబెట్టి తాగితే శరీరంలో థైమోల్ శోషణ వేగవంతం అవుతుంది. బెస్ట్ రిజల్ట్స్ కోసం ఉదయాన్నే తాగాలి. ఇది గుర్తుంచుకోండి.. వాముని ఎక్కువగా తీసుకుంటే కళ్ళు తిరిగి, వికారం, వాంతులు అవుతాయి. దీని వల్ల అలర్జీ వచ్చే అవకాశం ఉంది. వాముని శారీరక స్థితిని బట్టి వైద్యుల సలహా మేరకు తీసుకోవాలి. వాము ప్రయోజనా లు పొందడానికి దీనిని ఆహారంలో తీసుకోవాలి. నిపుణులు, అధ్యయనాల ప్రకారం ఈ వివరాలను అందించాం.







# పెదాలు నల్లగా మారి పగులుతున్నాయా..













చలికాలం వచ్చిదంటే చాలు.. చాలా మందికి పెదవులు పగిలిపోతాయి. ఈ సమస్యని దూరం చేయాలంటే ఏం చేయాలో చూద్దాం. చలికాలం వచ్చిదంటే చాలు. చర్మ సమస్యలు వస్తాయి. అందులో ముఖ్యంగా పెదాలు కూడా పగులుతుంటాయి. దీంతో చాలా ఇబ్బందిగా ఉంటుంది. ఇలాంటి సమస్యల్ని దూరం చేయాలంటే కొన్ని టిప్స్ పాటించాలి. అవేంటో తెలుసుకోండి. గ్రీన్ టీ వాడిన బ్యాగ్స్‌ని వేడినీటిలో నానబెట్టి తర్వాత పెదాలపై అప్లై చేసి మసాజ్ చేయడం వల్ల పెదాలపై నలుపుని తగ్గిస్తాయి. రెగ్యులర్‌గా ఇలా చేస్తే పెదాలపై నలుపు తగ్గుతుంది. ఈ టిప్ వారానికి రెండు సార్లు ఫాలో అవ్వొచ్చు. కొబ్బరి నూనె.. కొబ్బరి నూనెలో మాయిశ్చరైజర్ గుణాలు ఉన్నాయి. ఇవి పెదవుల అందాన్ని, మృదుత్వాన్ని పెంచడానికి హెల్ప్ చేస్తాయి. కాబట్టి రోజూ రాత్రి పడుకునే ముందు కొబ్బరినూనె అప్లై చేయడం మంచిది. పసుపు.. కొందరి పెదాలు నల్లగా మారుతుంటాయి. అలాంటి సమస్యని దూరం చేయాలంటే పాలలో పసుపుని బాగా కలిపి పెదాలపై అప్లై చేయాలి. కాసేపటి తర్వాత మెల్లిగా మసాజ్ చేస్తూ పెదాలను క్లీన్ చేయాలి. బాదం ఆయిల్.. బాదం ఆయిల్‌లో మాయిశ్చరైజింగ్ గుణాలు కూడా ఉన్నాయి. ఇది పెదాలను హైడ్రేట్‌గా ఉంచడంలో సాయపడతాయి. దీనివల్ల పెదాల అందాన్ని పెంచుతాయి. దోసకాయ.. దోసకాయ తురుము కూడా పెదాలని అందంగా చేస్తుంది. అందుకోసం ముందుగా దోసకాయని తురుములా చేయాలి. అందులో నుంచి రసాన్ని పిండాలి. పెదవులపై ఈ రసాన్ని రాయండి. దీని వల్ల పెదాలపై నలుపు తగ్గుతుంది. పెదాలు పగలకుండా ఉంటాయి. రోజ్ వాటర్.. రోజ్ వాటర్ ఓ ఆస్ట్రింజెంట్. దీన్ని అప్లై చేస్తే పెదాల నుండి టాక్సిన్స్ తగ్గి పెదాలు అందంగా మారతాయి. కాబట్టి, రెగ్యులర్‌గా ఈ రోజ్ వాటర్ అప్లై చేస్తే పెదాలు మాయిశ్చర్ అవుతాయి. పెదాలపై తేమ పెరుగుతుంది. తేనె.. తేనె కూడా నేచురల్ మాయిశ్చరైజర్. దీన్ని పెదాలపై అప్లై చేస్తే పెదాలు హైడ్రేట్ అవుతాయి. దీంతో పొడిబారడం సమస్య తగ్గి పెదాలు పగిలిపోవడం వంటి సమస్యలు తగ్గుతాయి. ఇలాంటి సహజ పదార్థాలు వాడడం వల్ల ఎలాంటి సమస్యలు ఉండవు. నిమ్మరసం.. నిమ్మరసం అనేది ఓ సహజ బ్లీచింగ్ ఏజెంట్. నిమ్మరసాన్ని పెదాలపై రాయాలి. 10 నిమిషాల తర్వాత కడిగితే పొడిబారడం తగ్గుతుంది. దీని వల్ల పెదాలపై చర్మాన్ని సున్నితంగా మారుస్తుంది. పెదాలు పగలవు. కలబందలో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ, మాయిశ్చరైజింగ్ గుణాలు ఉన్నాయి. దీనిని పెదాలపై అప్లై చేస్తే పొడి పెదాలు, ఇతర సమస్యలు దూరవుతాయి. అందుకే రెగ్యులర్‌గా ఈ టిప్ ఫాలో అయితే పెదాలు పగలడం, నల్లగా మారడం వంటి సమస్యలు ఉండవు.

# మీ పిల్లలు తినేప్పుడు ఫోన్ చూస్తున్నారా..?




ఈ రోజుల్లో పిల్లలకు ఫోన్ చూస్తూ తినడం అలవాటైపోయింది. అయితే, ఈ అలవాటు వారి ఆరోగ్యాన్ని దెబ్బతీస్తుందని నిపుణులు చెబుతున్నారు. ఈ రోజుల్లో స్మార్ట్‌ఫోన్ నిత్యావసర వస్తువుగా మారింది. ప్రతి ఒక్కరూ స్మార్ట్‌ఫోన్‌ను ఉపయోగిస్తున్నారు. పిసి పిల్లల్లోనూ ఫోన్ వాడకం వ్యసనంగా మారుతోంది. చాలా మంది అమ్మలు.. పిల్లలకు ఫోన్ చూపిస్తూ అన్నం తినిపిస్తూ ఉంటారు. భోజనం తినడానికి కొంచెం మారం చేసినా.. ఫోన్ పిల్లల ముందు పెట్టేస్తుం టారు అమ్మలు. ఒక అధ్యయనం ప్రకారం, 2 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలలో 90 శాతం మంది మొబైల్ ఫోన్‌లను చూస్తూ ఆహారం తింటున్నారని తేలింది. పిల్లల కడుపు నిండుతుందని అనుకుంటున్నారు కానీ.. ఫోన్ చూసి ఆహారం తినడం వల్ల అనేక దుష్ప్రభావాలు ఎదురవుతాయని నిపుణులు చెబుతున్నారు. ఈ పద్ధతి క్రమంగా పిల్లలకు అలవాటుగా మారి శారీరక, మానసిక ఆరోగ్యాన్ని పాడుచేస్తుంది. ఫుడ్ టేస్ట్ చూడలేరు.. పిల్లలు మొబైల్ చూస్తూ తింటే.. అతను ఎంత తింటున్నాడో అతనికి తెలియదు. వారి ప్లేట్‌లో ఏ ఫుడ్ ఉందో కూడా చూడరు. అటువంటి పరిస్థితిలో, ఒకరు అవసరానికి మించి తింటారు, ఇది ఊబకాయం ముప్పును పెంచుతుంది. మొబైల్ చూస్తూ ఆహారం తినడం వల్ల, పిల్లలు ఆహారాన్ని రుచి చూడటం మరచిపోతారు. తిండి బాగుందో లేదో అతనికి అర్థం కాదు. పిల్లవాడు మొబైల్ చూస్తూ తింటాడు, ఎప్పుడు ఆహారం తిన్నాడో కూడా అతనికి గుర్తిండదు. ఆహారం ఆలస్యంగా జీర్ణమవుతుంది.. భోజనం చేస్తూ ఫోన్ చూడటం వల్ల జీవక్రియ రేటు తగ్గుతుంది. దీని వల్ల ఆహారం ఆలస్యంగా జీర్ణమవుతుంది, కొవ్వును కాల్చే ప్రక్రియ కూడా మందగిస్తుంది. మీ చిన్నారి ఫోన్ చూస్తూ తింటుంటే, ఫిజికల్‌గా యాక్టివ్‌గా లేకపోతే.. అతని జీవక్రియ మందగించే అవకాశం ఉంది.

తల్లి-పిల్లల బంధంపై ప్రతికూల ప్రభావం పడుతుంది.. పిల్లలు స్మార్ట్‌ఫోన్‌కు ఎడిక్ట్ అయితే.. తల్లిదండ్రులతో అతని బాండింగ్‌పై ఎఫెక్ట్ పడుతుంది. పిల్లలు స్మార్ట్ ఫోన్ చూస్తూ తింటుంటే.. వాళ్లు అన్నం తినిపిస్తున్న అమ్మ వంక కూడా చూడరు. ఈ అలవాటు తల్లి, బిడ్డ బంధంపై చెడు ప్రబావం చూపుతుంది. అంతేకాదు.. పిల్లల మెదడుకు కూడా హానికరం చేస్తుంది. కళ్లకు హాని చేస్తుంది.. పిల్లలు స్మార్ట్‌ఫోన్ చూస్తూ ఉంటే.. వారి కళ్లు కూడా బలహీనపడతాయి. మహమ్మారి తర్వాత పిల్లల్లో మయోపియా పెరగడానికి ఈ అలవాటు కూడా ఒక కారణం. ఇలా మానిపించండి.. పిల్లలు తమ తల్లిదండ్రులను చూసి అన్నీ నేర్చుకుంటారు. మీరు భోజన సమయంలో స్మార్ట్‌ఫోన్, లాఫ్‌టాప్‌కు చూడకూడదని గుర్తుంచుకోండి. పిల్లలకు ఫోన్ చూస్తూ తినే అలవాటు ఉంటే, వాళ్లకు ఫుల్ ఆకలిగా ఉన్నప్పుడే భోజనం పెట్టండి. మీ బిడ్డ ఆకలితో ఉన్నప్పుడు, అతను అల్లరి చేయండు,మొబైల్ గురించి ఆలోచించడు. కేవలం భోజనంపైనే ధ్యాస పెడతారు. మొబైల్ లేకుండా ఐదు నిమిషాల పాటు వారికి ఆహారం పెట్టడానికి ప్రయత్నించండి. అతను సరిగ్గా తింటే, ఈ సమయాన్ని పెంచవచ్చు. మీ పిల్లలకు భోజనం పెట్టేప్పుడు.. వాళ్లతో మాట్లాడుతూ ఉండండి. ఫుడ్ టేస్ట్, రంగు గురించి అడగండి. నవ్వుతూ, జోకులేస్తూ, సరదాగా గడిపితే మొబైల్ ఫోన్ చూపించి పిల్లలకు తిండి పెట్టాల్సిన అవసరం ఉండదు.

# రోజుకు 6 గంటలు కూర్చునే ఉంటున్నారా..







శారీరక శ్రమ లేకపోతే.. అనేక ఆరోగ్య సమస్యల ముప్పు పెరుగుతుందని నిపుణులు చెబుతున్నారు. ఈ రోజుల్లో డెస్క్ జాబ్ చేసేవారి సంఖ్య ఎక్కువైంది. కంప్యూటర్, లాప్‌టాప్‌ల ముందే గంటల కొద్దీ సమయం గడుపుతున్నారు. ఆఫీస్ పని పూర్తైన తర్వాత కూడా.. టీవీ, ఫోన్లు చూస్తూ టైమ్‌పాస్ చేసేస్తుంటారు. ఫలితంగా చాలామంది రోజంతా ఇంట్లో ఎలాంటి శారీరక శ్రమ లేకుండా గడుపుతున్నారు. ఇంట్లో ఉండేవారు కూడా బద్ధకం కారణంగా సోఫాలకు, బెడ్‌లకే అతుక్కుపోయి ఉంటున్నారు. రోజూ పగిటి పూట ఆరు గంటలు, అంతకంటే ఎక్కువ సమయం కూర్చునే ఉండటం లేదా పడుకుని ఉండేవారు, శారీరశ్రమ లేనివారు.. నిశ్చల జీవనశైలి ఫాలో అవుతున్నట్లు అర్థం అని నిపుణులు చెబుతున్నారు. శారీరక శ్రమ లేకపోతే అనేక ఆరోగ్య సమస్యలకు ఆహ్వానం పలికినట్లే అని నిపుణులు చెబుతున్నారు. దీనివల్ల తెలియకుండానే మన శరీరానికి బద్ధకం అలవాటవుతుంది. నిశ్చల జీవనశైలి కారణంగా.. అనేక ఆరోగ్య సమస్యల ముప్పు పెరుగుతుంది, మానసిక స్థితిపై కూడా ప్రభావం చూపుతుందని నిపుణులు చెబుతున్నారు. నిశ్చల జీవనశైలి కారణంగా ఎలాంటి ఆరోగ్య సమస్యలు ఎదురవుతాయో ఈ స్టోరీలో చూద్దాం. గుండె జబ్బులు ముప్పు పెరుగుతుంది.. తగినంత శారీరక శ్రమ లేకపోతే.. గుండె జబ్బుల ముప్పు పెరుగుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. నిశ్చలజీవనశైలి కారణంగా కార్డియోమయోపతి సమస్య వచ్చే అవకాశం ఉందని అంటున్నారు. కార్డియోమయో పతి వల్ల గుండెకు ఆక్సిజన్-రిచ్ బ్లడ్ పంపింగ్ తగ్గుతుంది. శారీరక శ్రమ లేకపోతే.. శరీరంలో కొవ్వు, చెడు కొలెస్ట్రాల్ స్థాయిలు పెరుగుతాయి. చెడు కొలెస్ట్రాల్ గుండె సమస్యలు, హార్ట్ ఎటాక్ ప్రమాదాన్ని పెంచుతుంది. ఉబకాయం.. తగినంత శారీరక శ్రమ లేకపోతే.. శరీరంలో క్యాలరీ బర్న్ తగ్గుతుంది. నిశ్చల జీవనశైలి కారణంగా.. శరీరంలో కొవ్వు పేరుకుపోతుంది. గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గించడానికి, పెద్దలు, యుక్తవయస్కులు వారానికి కనీసం రెండున్నర గంటలు శారీరక శ్రమలో పాల్గొనాలని నిపుణులు సూచిస్తున్నారు. నిశ్చల జీవనశైలి అధిక బరువు, ఊబకాయానికి దారితీయవచ్చని తాజా అధ్యయనం పేర్కొంది. మానసిక ఆరోగ్యంపై ప్రభావం చూపుతుంది.. వ్యాయామం చేసినప్పుడు.. మెదడు సెరోటోనిన్ వంటి న్యూరోట్రాన్స్మిటర్ల విడుదలను ప్రేరేపిస్తుంది. సెరోటోనిన్ మానసిక స్థితిని మెరుగుపరుస్తుంది, ఒత్తిడిని తగ్గిస్తుంది. నిశ్చల జీవన శైలి ఫాలో అయ్యేవారిలో.. సెరొటోనిన్ విడుదల తక్కువగా ఉంటుంది. చెడు కొలెస్ట్రాల్ పెరుగుతుంది.. తగినంత శారీరక శ్రమలేకపోతే.. శరీరంలో చెడు కొలెస్ట్రాల్ స్థాయిలు పెరుగుతాయి. చెడు కొలెస్ట్రాల్ లెవల్స్ ఎక్కువైతే.. ధమనులలో పేరుకుపోతుంది, ఫలకం ఏర్పడుతుంది, రక్త నాళాలు సంకుచితం అవుతాయి. ఈ సంకుచితం.. రక్త ప్రవాహాన్ని పరిమితం చేస్తుంది, అధిక చెడు కొలెస్ట్రాల్ స్థాయిల కారణంగా.. గుండె రక్తనాళాల్లో పూడికలు ఏర్పడే ముప్పు ఎక్కువవుతుంది. శరీరంలో చెడు కొలెస్ట్రాల్ స్థాయిలు పెరిగితే.. గుండె సమస్యలు, స్ట్రోక్, హార్‌ఎటాక్, హైపర్‌టెన్షన్ వంటి తీవ్ర సమస్యల ముప్పు పెంచుతుంది. టైప్-2 డయాబెటిస్ ముప్పు పెరుగుతుంది.. ఫిజికల్‌గా యాక్టివ్‌గా లేకపోతే.. శరీరం ఇన్సులిన్‌కు తక్కువగా స్పందిస్తుంది. దీంతో టైప్2 డయాబెటిస్ వచ్చే ముప్పు పెరుగుతుంది. పిల్లలతోపాటు పెద్దలూ రోజూ అరగంటైనా వ్యాయామం, శారీరక శ్రమ, యోగా చేస్తే ఎన్నో అనారోగ్యాల నుంచి రక్షణ పొందవచ్చని నిపుణులు చెబుతున్నారు.



# విటమిన్ డి లోపం ఉందా.. ఇలా చేయండి..



విటమిన్ డి లోపం అనేది నేడు చాలా మంది ఎదుర్కొంటున్న ముఖ్య సమస్య. దీనిని తగ్గించుకునేందుకు ట్యాబ్లెట్స్ వేసుకుంటారు. అలా కాకుండా కొన్ని జాగ్రత్తలు కూడా తీసుకోవచ్చు. అవేంటో చూద్దాం.

విటమిన్ డి లోపం ఉందా.. ఇలా చేయండి..

విటమిన్ డి లోపం.. మిగతా సమయాల్లో కంటే చలికాలంలో ఎక్కువగా ఈ సమస్య వస్తుంది. దీని వల్ల చాలా మంది ఇబ్బంది పడుతున్నారు. దీంతో ఇమ్యూనిటీ తగ్గడం, ఎముకల సమస్యలు చర్మ, జుట్టు సమస్యల వంటివి వస్తాయి. ఇలాంటివన్నీ దూరమవ్వాలంటే కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. అవేంటో తెలుసుకోండి. విటమిన్ డి.. విటమిన్ డి అనేది సహజంగానే అందుతుంది. కొన్ని కారణాలతో దీనిని తగిన విధంగా అందకపోతే విటమిన్ డి లోపం సమస్య వస్తుంది. దీని నుంచి బయట పడాలంటే మందులు వాడొచ్చు. అది డాక్టర్ సలహాతోనే తీసుకోవాలి. వీటితో పాటు కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. సాధారణంగా మనం మధ్యాహ్నం, రాత్రి సమయంలో ఫ్యాటీ ఫుడ్స్ తింటాం. కాబట్టి, సరైన టైమ్‌కి తినేలా చూసుకోండి. కొవ్వు పదార్థాలు తినకపోతే ఓ చెంచా నెయ్యి తినొచ్చు. విటమిన్ డి ట్యాబ్లెట్స్ తీసుకుంటే నెయ్యి తర్వాతే తీసుకోవాలి. నెయ్యి గుడ్ ఫ్యాట్స్. అందుకే నెయ్యి తర్వాత విటమిన్ డి ట్యాబ్లెట్స్ తీసుకోవాలి. విటమిన్ డి ఓ ముఖ్యమైన కొవ్వు. మీరు ఎక్కువ బెనిఫిట్స్ పొందాలనుకుంటే కొవ్వు పదార్థాలు తినడం, తిన్న వెంటనే ఫ్యాటీ ఫుడ్స్ తింటే బెనిఫిట్స్ అందుతాయి. ఉదయం, సాయంత్రం ఎప్పుడైనా తినొచ్చు. ఫ్యాటీ ఫుడ్స్ మాత్రం తీసుకోవాలి. డాక్టర్ సలహా.. ఎప్పుడైనా సరే విటమిన్ డి ట్యాబ్లెట్స్ డాక్టర్ సలహా తర్వాతే తీసుకోవాలి. అది కూడా వారు రక్త పరీక్ష చేశాకే ఇస్తారు. అలానే తీసుకోవాలి. ఎందుకంటే చాలా మందికి వేర్వేరు డొసేజెస్ ఉంటాయి. అందుకే అలానే తీసుకోవాలి. సాధ్యమైనంత వరకూ సహజ మార్గాల ద్వారా దీన్ని తీసుకోవచ్చు. వీటితో పాటు.. రోజుకి 10 నిమిషాల పాటు సూర్యరశ్మిలో ఉండాలి. ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకూ సూర్యరశ్మికి ఉంటే విటమిన్ డి స్థాయిలు పెరుగుతాయని ప్రపంచ ఆరోగ్య సంస్థ వెల్లడించింది. కొన్ని రోజులు రెగ్యులర్‌గా ట్యాబ్లెట్స్ తీసుకుంటే సమస్య తగ్గుతుంది. తర్వాత కొన్ని రోజులు మళ్ళీ సమస్య వస్తుంది. కాబట్టి, రెగ్యులర్‌గా విటమిన్ డి స్థాయిని రెగ్యులర్‌గా చెక్ చేయాలి.

## త్వరలో ఆర్టీసీలో 3,038 పోస్టుల భర్తీ



హైదరాబాద్‌తెలంగాణ ఆర్టీసీలో 3,038 పోస్టులను త్వరలో భర్తీ చేయనున్నట్లు సంస్థ వైస్ ఛైర్మన్, ఎండీ సజ్జనార్ తెలిపారు. ఇందుకు ప్రభుత్వం నుంచి అనుమతి కూడా వచ్చిందని, వీటి భర్తీ అనంతరం కార్మికులు, ఉద్యోగులపై పనిభారం తగ్గుతుందని చెప్పారు. సోమవారం అంబేడ్కర్ జయంతి సందర్భంగా ఆర్టీసీ ఆధ్వర్యంలో హైదరాబాద్ బాగ్‌లింగంపల్లిలోని ఆర్టీసీ కళాభవన్‌లో జరిగిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పించిన అనంతరం మాట్లాడారు. "కొత్తగా భర్తీ చేయనున్న పోస్టులకు ఎస్సీ వర్గీకరణ అమలు చేస్తాం. సంస్థలోని ఉద్యోగులు, సిబ్బంది సంక్షేమానికి

యాజమా న్యం కట్టుబడి ఉంది. కార్యక్రమంలో ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు మునిశేఖర్, రాజశేఖర్, ఖుస్రోషా ఖాన్, వెంకన్న, జాయింట్ డైరెక్టర్లు నర్మద, ఉషాదేవి, రంగారెడ్డి జిల్లా రీజినల్ మేనేజర్ శ్రీలత, ఆర్టీసీ ఎస్సీ, ఎస్టీ సంక్షేమ సంఘం నేతలు పాల్గొన్నారు.

# అంబేడ్కర్ ఆశయాలరకు తూట్లు !

అంబేడ్కర్ ఆశయాలను పాటించడం.. ఆయన ప్రవచించిన సిద్ధాంతాలను అమలు చేయడం అన్నది పైకి కనిపిస్తున్న ముసుగు మాత్రమే. ఏడున్నర దశాబ్దాల స్వాతంత్ర్య కాలంలో మన నాయకులంతా సమాజాన్ని విచ్ఛిన్నం చేసే దిశగా కులాల కుంపట్లు రగిలిస్తున్నారు. ఇప్పుడు రాజకీయ పార్టీలకు, నాయకులకు ఆయన పేరును జపించడం నిత్యకృత్యం కావడం వెనక ఓటుబ్యాంక్ రాజకీయం తప్ప మరోటి లేదు. చెట్టు పేరు చెప్పి కాయలు అమ్ముకున్న చందాన అంబేడ్కర్ పేరు చెప్పుకుని అణగారిన వర్గాలను బుట్టలో వేసుకోవడం అన్న కళలో మన నాయకులు ఆరితేరారు. ఆయనకు భారీ విగ్రహాలు పెట్టి దండలు వేసి చేతులు దులుపు కుంటున్నారు. ఆయన ఆశయాలను తుంగలో తొక్కామన్న భావన రాకుండా నిత్యం అంబేడ్కర్ జపం చేస్తున్నారు. ఎంతో జాగ్రత్తగా అన్ని రాజకీయ పార్టీలు అణగారిన వర్గాల ఓట్లకోసం అంబేడ్కర్ పేరును వాడుకుంటున్నారు. నిజంగానే మనం అంబేడ్కర్ మహానుభావుడి ఆశయాలను అమలు చేసేందుకు ప్రయత్నిస్తున్నామా లేదా అన్నది నేతలతో పాటు దళితులు కూడా ఆలోచన చేయాలి. ఎన్ని దళిత వాడలను పురుద్ధరించారో.. ఎందరికి చదువు, ఉద్యోగాలు కల్పించారో ఆత్మవిమర్శ చేసుకోవాలి. అంబేడ్కర్ ఆశించిన ఆశయాలను ముందుకు తీసుకుని వెళ్లడంలో రాజకీయ పార్టీలు చేస్తున్న మోసాలు గుర్తించాలి. దళితులంతా ఒక్కటే అన్న పట్టుదలతో సాగితే రాజకీయాల్లో పట్టు సాధించగలమని దళితులు గుర్తించాలి. అంతరాలు లేని సమాజం నిర్మించేందుకు ప్రయత్నించిన దాఖలాలు లేవు. రాజకీయ నాయకులే కులాల కుంపట్లు సృష్టించి దేశంలో అసమానతలను పెంచి పోషిస్తున్నారు. దీంతో కులవ్యవస్థ మరింత బలంగా వేళ్లూనుకుని సమాజాన్ని అతలాకుతలం చేస్తోంది. దళిత జనోద్ధరణలో అన్ని పార్టీలది ఒకటే విధానంగా ఉంది. నేటికీ దళితుల అభివృద్ధికి పక్కా ప్రణాళికలు లేవు. వారిని ఓటుబ్యాంక్‌గా చూస్తున్నారు తప్ప తమలో ఒకరిగా చూడడం లేదు. దీనికితోడు దళితుల్లో ఉపకులాల ద్వారా వారి ఐక్యతను దెబ్బతీస్తున్నారు. అలాగే మాల, మాదిగ అంటూ దళితులే రోడ్డెక్కేలా చేస్తున్నారు. దీని ఆధారంగా ఓట్లు కొల్లగొట్టే ప్రయత్నాల్లో ఉన్న ఆయా పార్టీల పన్నాగాలను దళితులు గుర్తించడం లేదు. ఏటా అంబేడ్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించి ఆయన విగ్రహాలకు దండలేయడం...కొత్తగా విగ్రహాలు పెట్టడం వరకే ప్రభుత్వాలు బాధ్యత వహిస్తున్నాయి. భారీ విగ్రహాలను పెట్టి దళితజనోద్ధరణ అంటూ కాలం గడిపేస్తున్నారు. నేతలు కూడా అంబేడ్కర్ విగ్రహాలను పెట్టాలన్న డిమాండ్ తీసుకుని వచ్చి వారిని తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు సాగిస్తున్నారు. ఈ రకంగా వారిని ఎప్పటికప్పుడు మోసం చేస్తున్నారు. స్వాతంత్ర్యానంతరం దళితులను ఓటు బ్యాంకుగా వాడుకుం టున్నారే తప్ప వారిని తోటి మానవులుగా రాజకీయ నాయకులు భావించడం లేదు. వారికి సమాజంలో గౌరవం దక్కేలా అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం లేదు. గ్రామాల్లో ప్రజలమధ్య వైషమ్యాలు లేకున్నా నాయకుల ఆలోచనలో అవి ఉన్నాయనడానికి మన నాయకుల తీరే నిదర్శనం. ప్రతి ఎన్నికల్లో అది బాగా కనిపిస్తోంది. ప్రధాని మోడీ అయితే అంబేడ్కర్ పేరు ఉచ్చరించ కుండా ఉండలేకపోతున్నారు. ఆయనకు మేమిచ్చిన గౌరవం మరెవరూ ఇవ్వలేదంటున్నారు. కానీ ఈనాడు నిత్యం అంబేడ్కర్ జపం చేస్తున్న వారంతా ఉన్నత కులాలు వారే.



## అరుదైన గోల్కొండ నీలం వజ్రం వేలం

### జెనీవా వేదికగా వచ్చేనెల 14న వేలంపాట

**న్యూఢిల్లీ:** అలనాటి విలువైన అరుదైన గోల్కొండ నీలం వజ్రం ఇక వేలానికి రానుంది. గతంలో ఈ వజ్రానికి ఇండోర్, బరోడా మహారాజులు యజమానులుగా ఉండేవారు. వచ్చే నెల 14వ తేదీన జరిగే క్రిస్టి వజ్రాల వేలం పాటలో ,ఈ వజ్రం దాదాపుగా రూ 300 కోట్ల వరకూ పలుకుతుందని భావిస్తున్నారు. జెనీవాలో జరిగే ఈ వేలంలో ప్రముఖ వజ్రాల వ్యాపారులు పాల్గొంటారు. ఓ నాజూకైన ఉంగరంలో పొదిగి ఉండే ఈ వజ్రం ధర మొత్తం మీద రూ 430 కోట్ల వరకూ పలుకుతుందని విశ్లేషిస్తున్నారు. 23.24 క్యారెట్ల బరువుతో ఉండే ఈ వజ్ర ఖచిత ఉంగరాన్ని ప్రఖ్యాత జువెలర్ సంస్థ జార్ తయారు చేసింది. ఉనికి తగ్గట్లుగానే రాజరికపు కళ, అసాధారణ వైవిధ్యపు రంగు , అనితర సాధ్యపు పరిణామంతో ఈ వజ్రం ఉంటు-ంది. ప్రపంచంలోనే ఇది అత్యంత అరుదైన వజ్రరాజం అని క్రిస్టి ఇంటర్నేషనల్ సంస్థ అధినేత రాహుల్ కడాకియా తెలిపారు. వేలానికి అందరిని ఆహ్వానించారు.

## ప్రేమించి పెళ్లి చేసుకున్నా...చిత్రహింసలే

### గర్భిణి గొంతు నులిమి హత్యచేసిన భర్త



**విశాఖపట్టణం:** విశాఖనగరంలోని మధురవాడలో దారుణం చోటు చేసుకుంది. నిడు గర్భిణజ భరత్ చేతిలో హత్యకు గురయ్యింది. స్థానిక ఆర్టీసీ కాలనీలో నిండు గర్భిణి హత్యకు గురయ్యారు. పీఎంపాలెం పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం.. ఆర్టీసీ కాలనీలోని ఓ అపార్ట్‌మెంట్‌లో జ్ఞానేశ్వర్, అతడి భార్య అనూష (27) నివసిస్తున్నారు. మూడేళ్ల క్రితం ఇద్దరూ ప్రేమ వివాహం చేసుకున్నారు.

ప్రస్తుతం ఆమె 8 నెలల గర్భిణి. ఏదో విషయంలో సోమవారం ఉదయం వారిద్దరి మధ్య గొడవ జరిగింది. ఈ క్రమంలో జ్ఞానేశ్వర్.. ఆమె గొంతు గట్టిగా నొక్కేశాడు. దీంతో ఆమె ఊపిరి అందక అపస్మారక స్థితిలోకి వెళ్లారు. వెంటనే స్థానికుల సాయంతో ముందుగా ప్రైవేటు ఆస్పత్రికి, అక్కడి నుంచి కేజీహెచ్‌కు అతడే తీసుకెళ్లాడు. అప్పటికే ఆమె మృతి చెందినట్లు– వైద్యులు ధ్రువీకరించారు. నిందితుడిని అదుపులోకి తీసుకున్న పోలీసులు.. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మనస్పర్థలు కారణంగా భార్య అనూషకు భర్త జ్ఞానేశ్వర్ మధ్య గొడవ తలెత్తింది. రెండు ఏళ్ల క్రితం వీరిద్దరూ ప్రేమ వివాహం చేసుకున్నారు. అంతలో ఈ ఘటన చోటు చేసుకుంది. కాగా.. ఈ అంశంపై తాజాగా ఆమె స్నేహితులు కీలక విషయాలు వెల్లడించారు. రెండేళ్ల క్రితం సింహాచలంలో లవ్ మ్యారేజ్ చేసుకున్నారని చెప్పారు. మృతురాలు అనూష తండ్రి చనిపోయారు, తల్లికి ఆరోగ్యం బాగోలేక మూడేళ్లగా కోమాలో ఉందన్నారు. జ్ఞానేశ్వర్ అతని కుటుంబ సభ్యులకు తెలియకుండా పెళ్లి చేసుకున్నాడు.. భార్యను బయటకు ఎక్కడికి తీసుకువెళ్లినా సరదాగా మెలిగేవాడు కాదు. జంటగా ఫొటోలు దిగుదామన్నా వద్దనేవాడు. గతంలో కూడా పలుమార్లు చంపడానికి ప్రయత్నించాడు.. ఫలుదాలో ఓసారి టాబ్లెట్స్ కలిపి చంపాలి అనుకున్నాడు.. మాకు సమాచారం వచ్చి వెళ్లే చూసే సరికి బెడ్ మీద విగత జీవిగా పడి ఉంది.. ఈ రోజు డెలివరీ ఉందని నిన్న ఫ్రెండ్స్ అందరికీ వీడియో కాల్ చేసింది.. రాత్రికి రాత్రి చున్నీతో గొంతు బిగించి చంపేశాడు. భర్త జ్ఞానేశ్వర్ ముఖంపై గోర్లతో రెక్కేసిన ఆనవాలు ఉన్నాయి.. అని బాధితురాలి స్నేహితులు వెల్లడించారు.

## కృష్ణానది లంకభూముల్లో

# స్పోర్ట్స్ సిటీ

**విజయవాడ:** కృష్ణా నదీ తీరాన స్పోర్ట్స్ సిటీ ఏర్పాటు దిశగా ఆలోచన చేస్తోంది. ఇబ్రహీంపట్నంను ఆనుకుని ఉన్న కృష్ణా లంక భూములను మంత్రి నారాయణ, ఎమ్మెల్యేలు వసంత కృష్ణ ప్రసాద్, బోండా ఉమా, జిల్లా కలెక్టర్ లక్ష్మీషా, ఇతర అధికారులు పరిశీలించారు. కృష్ణా నదిలో ఎన్టీఆర్, గుంటూరు జిల్లాల పరిధిలోనీ పెదలంక, చిన లంకలో ఉన్న లంకభూములు పరిశీలించారు. మూడు కిలోమీటర్లు లంక భూముల్లో కాలినడకన తిరిగారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడారు. అమరావతి రాజధాని నిర్మాణ పనులు ఊపందుకుంటున్నాయని.. ఇప్పటికే 3 వేల మంది కార్మికులు,500 మెషీన్లు పనులు చేస్తున్నాయన్నారు. ఈ నెలాఖరుకు సుమారు 15 వేల మంది కార్మికులు

రోజువారీ పనుల్లో పాల్గొంటారని మంత్రి నారాయణ తెలిపారు. మూడేళ్లలో రాజధాని నిర్మాణం పూర్తి చేస్తామని చెప్పారు. ఎన్టీఆర్ జిల్లాలోని మైలవరం నియోజకవర్గంలో స్పోర్ట్స్ సిటీ ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలిస్తున్నామన్నారు. అంతర్జాతీయ స్థాయి క్రీడలు నిర్వహించేలా స్పోర్ట్స్ సిటీ– ఉండాలని సీఎం చంద్రబాబు చెప్పినట్లు వెల్లడించారు. దీని కోసం 2 వేల ఎకరాల భూమి అవసరం ఉంటుందని.. కృష్ణా లంక భూముల్లో స్పోర్ట్స్ సిటీ ఏర్పాటుకు సాధ్యాసాధ్యాలపై కమిటీ ఏర్పాటు చేస్తున్నట్లు– స్పష్టం చేశారు. జలవనరుల శాఖ అధికారులు, కలెక్టర్, ఇతర అధికారులతో కలిసి కమిటీ ఏర్పాటు చేశామన్నారు. నెలరోజుల్లోగా కమిటీ నివేదిక ఇవ్వాల్సి ఉంటుందని.. కమిటీ నివేదిక ఆధారంగా ముందుకెళ్తామని స్పష్టం చేశారు. ఎన్టీఆర్ జిల్లాలోని మైలవరం నియోజకవర్గంలో స్పోర్ట్స్ సిటీ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేలతోపాటు స్థానిక నేతలు కోరుతున్నారని అన్నారు. అంతర్జాతీయ స్థాయి క్రీడలు నిర్వహించేలా స్పోర్ట్స్ సిటీ ఉండాలని సీఎం చంద్రబాబు సైతం చెప్పారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. అందుకోసం 2 వేల ఎకరాల భూమి అవసరమవుతోందని పేర్కొన్నారు. కృష్ణా లంక భూముల్లో స్పోర్ట్స్ సిటీ ఏర్పాటుకు

సంబంధించిన సాధ్యాసాధ్యాలపై కమిటీ– ఏర్పాటు చేస్తున్నామన్నారు. అందుకోసం.. జల వనరుల శాఖ అధికారులు, కలెక్టర్‌తోపాటు– ఇతర ఉన్నతాధికారులతో కమిటీ– ఏర్పాటు– చేస్తామని మంత్రి నారాయణ తెలిపారు. ఈ కమిటీ– నెలరోజుల్లోగా నివేదిక ఇవ్వాల్సి ఉంటుందన్నారు. ఆ కమిటీ– ఇచ్చే నివేదిక ఆధారంగా ముందుకెళ్తామని మంత్రి నారాయణ వెల్లడించారు. అయితే ఎన్టీఆర్ జిల్లాలోని కృష్ణా నదీ తీరాన స్పోర్ట్స్ సిటీ ఏర్పాటు– చేయాలనీ ఎమ్మెల్యేలు వసంత కృష్ణ ప్రసాద్, బోండా ఉమా ప్రభుత్వాన్ని కోరుతున్నారన్నారు.

## నేడు సిఎం రేవంత్ అధ్యక్షతన సిఎల్‌పి భేటీ



ప్రధాన అంశాలపై దిశానిర్దేశం చేయనున్న రేవంత్

హైదరాబాద్: ఈ నెల 15న మంగళవారం కాంగ్రెస్ శాసనసభాపక్ష సమావేశం నిర్వహించనున్నారు. శంషాబాద్‌లోని నోవాటెల్‌లో ఉదయం 11 గంటలకు సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన ఈ సీఎల్పీ సమావేశం జరగనుంది. ఇందులో నాలుగు అంశాలపై ప్రధానంగా చర్చించనున్నారు. భూ భారతి, సన్నబియ్యం, ఇందిరమ్మ ఇళ్లు, ఎస్సీ–ఎస్టీ వర్గీకరణపై చర్చ ఉండనుంది. ఈమేరకు పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు ప్రభుత్వ విప్‌లు సమాచారమిచ్చారు. తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో కీలక ప్రాధాన్యం సంతరించుకున్న సందర్భంలో కాంగ్రెస్ శాసనసభ పక్షం కీలక సమావేశం జరపడం కీలకంగా మారింది. మంగళవారం ఉదయం 11 గంటలకు ముఖ్యమంత్రి, రాష్ట్ర కాంగ్రెస్ శాసనపక్ష నాయకుడు రేవంత్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించనున్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర రాజకీయ పరిణామాలపై విస్తృతంగా చర్చించనున్నారు. ముఖ్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పలు కీలక ప్రజాహిత పథకాలపై సమీక్ష జరుగనుంది. ఈ సీఎల్పీ సమావేశంలో భూభారతి పథకం, సన్నబియ్యం పంపిణీ, ఇందిరమ్మ ఇళ్లు పథకం, ఎస్సీ అండ్ ఎస్టీ వర్గీకరణ క్యాటగరైజేషన్ పై చర్చించనున్నారు. ఈ విషయాలే కాక , రాష్ట్రంలో నెలకొన్న ఇతర ప్రాధాన్యమైన అంశాలపై కూడా ఈ సమావేశంలో ఎమ్మెల్యేలు అభిప్రాయాలు పంచుకోనున్నారు. కాంగ్రెస్ పాలనలో ప్రజలతో నేరుగా సంబంధం ఉన్న సమస్యల పరిష్కారానికి దిశానిర్దేశర చేయనున్న ఈ సమావేశం రాష్ట్ర రాజకీయాల్లో విశేష ప్రాధాన్యం కలిగినదిగా భావిస్తున్నారు.

## తగ్గిన బంగారం ధర..

# ఎంతంటే..

గతకొన్ని రోజుల నుంచి కస్టమర్లకు చుక్కలు చూపిస్తున్న బంగారం ధరలు నేడు స్వల్పంగా తగ్గాయి. నిన్న ( ఏప్రిల్ 13)న 24 క్యారెట్ల బంగారం ధర గ్రాము 9,567 రూపాయలు ఉండింది. 22 క్యారెట్ల బంగారం ధర గ్రాము 8,770 రూపాయలు ఉండింది. ఇక, 18 క్యారెట్ల బంగారం ధర గ్రాము 7,176 రూపాయలు ఉండింది. నేడు మూడు రకాల బంగారంపై ధరలు తగ్గాయి. పదులు, వేలు కాదు.. కేవలం ఒక రూపాయి మాత్రమే.. ఈ రోజు 24 క్యారెట్ల బంగారం ధర 9,566 రూపాయలు.. 22 క్యారెట్ల బంగారం ధర 8,769 రూపాయలు.. ఇక, 18 క్యారెట్ల బంగారం ధర 7,175 రూపాయలుగా ఉంది.
అదే పది గ్రాముల బంగారం ధర విషయానికి వస్తే.. 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర 87,690 రూపాయలు ఉంది.

## వక్ఫ్ సవరణ చట్టం రాజ్యాంగ విరుద్ధం



హైదరాబాద్ కేంద్రంలోని బీజేపీ సంకీర్ణ ప్రభుత్వంలో కీలక భాగస్వాములైన టీడీపీ అధినేత చంద్రబాబు, బిహార్ ముఖ్యమంత్రి నితీశ్‌కుమార్ సంపూర్ణ సహకారంతోనే ప్రధాని నరేంద్రమోదీ వక్ఫ్ నల్ల చట్టాన్ని తీసుకురాగలిగారని ఏఐఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ ఆరోపించారు. ఆదివారం హైదరాబాద్‌లోని దారుస్సలాంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. టీటీడీ బోర్డులో హిందువులను మాత్రమే సభ్యులుగా కొనసాగిస్తున్న ఏపీ సీఎం చంద్రబాబు.. వక్ఫ్ బోర్డులో ఇతర మతస్తులను సభ్యులుగా చేర్చే బిల్లుకు ఏ విధంగా మద్దతు ఇచ్చారని ప్రశ్నించారు. చంద్రబాబు తాత్కాలిక రాజకీయ ప్రయోజనాల కోసం వక్ఫ్ చట్ట సవరణ బిల్లుకు మద్దతిచ్చి.. తన కుమారుడు లోకేశ్ రాజకీయ భవితవ్యాన్ని దెబ్బతీశారని అన్నారు. భవిష్యత్‌లో ముస్లింలు చంద్రబాబు వారసులను ఎలా విశ్వసిస్తారని ప్రశ్నించారు. వక్ఫ్ చట్టం ప్రాథమిక హక్కుల ఉల్లంఘనే..వక్ఫ్ సవరణ చట్టం రాజ్యాంగంలోని ఆర్టికల్ 14, 15, 25, 26, 29లలో పొందుపరిచిన ప్రాథమిక హక్కులను ఉల్లంఘిస్తోందని అసదుద్దీన్ అన్నారు. మోదీ ప్రభుత్వం ఈ చట్టం ద్వారా ముస్లింల హక్కులన్నింటినీ లాక్కుందని ఆవేదన వ్యక్తం చేశారు. మోదీ సర్కారు దేశంలోని ముస్లింలకు వ్యతిరేకంగా పనిచేస్తోందని ఆరోపించారు. వక్ఫ్‌పై బీజేపీ చెప్పేవన్నీ అబద్ధాలేనని మండిపడ్డారు. హిందు, జైన, సిక్కు ఎండోమెంట్ బోర్డులలో ఆ మత విశ్వాసాలను అనుసరించే వారు మాత్రమే సభ్యులుగా ఉంటారని, అలాంటప్పుడు వక్ఫ్ బోర్డులో ముస్లిమేతరులు సభ్యులుగా ఉండటం సబబా? అని ప్రశ్నించారు. ఈ చట్టాన్ని అడ్డు పెట్టుకొని వక్ఫ్ భూములను ఆక్రమించిన వారికే వాటిని కట్టబెట్టే ప్రమాదమని ఆందోళన వ్యక్తం చేశారు. సవరణకు వ్యతిరేకంగా సభ వక్ఫ్ చట్ట సవరణకు వ్యతిరేకంగా ఆలిండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు ఆధ్వర్యంలో ఈ నెల 19న దారుస్సలాంలో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు అసదుద్దీన్ ప్రకటించారు. వక్ఫ్ బోర్డు అధ్యక్షుడు మౌలానా ఖలీద్ సైఫుల్లా రెహ్మానీ అధ్యక్షత జరిగే ఈ సభకు దేశవ్యాప్తంగా మత పెద్దలు, పలువురు రాజకీయ నేతలు హాజరవుతారని చెప్పారు.


**రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ సోమవారం నుంచి అమలు కానుంది. దాదాపు 30ఏళ్లపాటు వర్గీకరణ కోసం జరిగిన పోరాటానికి ప్రతిఫలంగా దీన్ని అమలులోకి తీసుకువస్తూ ఉత్తర్వులు, నిబంధనలు జారీకానున్నాయి.**

# నేటి నుంచి ఎస్సీ వర్గీకరణ అమలు

**ఉత్తర్వులు, విధివిధానాలు జారీ చేయనున్న ప్రభుత్వం**

**జీవో తొలి కాపీని సీఎం రేవంత్‌కు ఇవ్వనున్న ఉపసంఘం**

**59 ఉపకులాలు మూడు గ్రూపులుగా వర్గీకరణ**



హైదరాబాద్:రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ సోమవారం నుంచి అమలు కానుంది. దాదాపు 30ఏళ్లపాటు వర్గీకరణ కోసం జరిగిన పోరాటానికి ప్రతిఫలంగా దీన్ని అమల్లోకి తీసుకువస్తూ ఉత్తర్వులు, నిబంధనలు జారీకానున్నాయి. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి రోజును వర్గీకరణ అమలు తేదీగా పేర్కొంటూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేయనుంది. ఉత్తర్వుల తొలికాపీని సీఎం రేవంత్‌రెడ్డికి అందజేయాలని ఎస్సీ వర్గీకరణపై ఏర్పాటైన మంత్రివర్గ ఉపసంఘం తుది సమావేశంలో నిర్ణయించింది. ఆదివారం హైదరాబాద్‌లో నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణపై ఏర్పాటైన మంత్రివర్గ ఉపసంఘం సమావేశమైంది. మంత్రులు దామోదర్ రాజనర్సింహ, సీతక్క, పొన్నం ప్రభాకర్, ఏకసభ్య కమిషన్ ఛైర్మన్ జస్టిస్ షమీమ్‌అక్తర్ ఎస్సీ సంక్షేమశాఖ ముఖ్యకార్యదర్శి శ్రీధర్, ఎస్సీ సంక్షేమ శాఖ డైరెక్టర్ క్షితిజ, న్యాయశాఖ కార్యదర్శి తిరుపతి పాల్గొన్నారు.

**2026 జనాభా లెక్కల తరువాత...**

రాష్ట్రంలో 2026 జనాభా లెక్కలు అందుబాటులోకి వచ్చిన తరువాత ఎస్సీ రిజర్వేషన్లు పెంచే విషయాన్ని పరిశీలిస్తాం. ప్రస్తుతం 2011 జనాభా లెక్కల ఆధారంగా ఎస్సీలకు 15 శాతం రిజర్వేషన్లు అమల్లో ఉన్నాయి. తెలంగాణలో ఎస్సీ జనాభా 17.5 శాతానికి పెరిగింది. జనాభా లెక్కలు అందుబాటులోకి వచ్చిన తరువాత ఆ మేరకు చర్యలు తీసుకుంటాం. ఎస్సీ వర్గీకరణలో క్రీమీలేయర్ ప్రవేశపెట్టాలన్న కమిషన్ సిఫార్సును ఇప్పటికే ప్రభుత్వం తిరస్కరించింది" అని ఉత్తమ్ తెలిపారు.

199 పేజీలతో నివేదిక.. 3 కేటగిరీలుగా విభజన వర్గీకరణపై జస్టిస్ షమీమ్ అక్తర్ కమిషన్ 199 పేజీల నివేదికను ప్రభుత్వానికి అందజేసింది. ఇందులో 59 కులాలపై వివరణాత్మక చర్చను పొందుపరిచింది. 2024 నవంబరు 11న బాధ్యతలు స్వీకరించిన కమిషన్ 82 రోజుల వ్యవధిలో ప్రభుత్వానికి నివేదిక ఇచ్చింది. బహిరంగ విచారణలు, పర్యటనల్లో ప్రజల నుంచి వచ్చిన 4,750 విజ్ఞప్తులతో పాటు కార్యాలయానికి ఆఫ్‌లైన్, ఆన్‌లైన్లో వచ్చిన 8,681 వినతులను పరిశీలించింది. మొత్తం 59 ఉపకులాలను మూడు గ్రూపులుగా వర్గీకరించింది. సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగాలు, రాజకీయాల్లో ప్రాతినిధ్యం ఆధారంగా అత్యంత వెనుకబడిన కులాలను గ్రూప్–1, మధ్యస్త లబ్ధిపొందిన కులాలను గ్రూప్–2, మెరుగైన ప్రయోజనాలు పొందిన కులాలను గ్రూప్–3లో చేర్చింది.



# జాన్వీకి గిఫ్ట్‌గా లగ్జరీ కారు

బాలీవుడ్ నటి జాన్వీ కపూర్‌కు సర్‌ప్రైజ్ గిఫ్ట్‌ను అందించింది బిర్లా వారసురాలు అనన్య బిర్లా. దాదాపు రూ. 5 కోట్ల విలువైన లంబోర్ఘిని కారును ఆమెకు కానుకగా పంపించారు. శుక్రవారం ఉదయం లిలాక్ (పర్పుల్) రంగు లంబోర్ఘిని కారు జాన్వీ నివాసానికి చేరుకుంది. ఈ కారుతో పాటు- మరో గిఫ్ట్ ప్యాక్ కూడా ఉంది, దానిపై 'ప్రేమతో, నీ అనన్య' అని రాసి ఉంది. జాన్వీ నివాసానికి కారు చేరుతున్న దృశ్యాలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. అనన్య విషయానికి వస్తే.. ప్రముఖ వ్యాపారవేత్త కుమార్ మంగళం బిర్లా పెద్ద కుమార్తె. ఆదిత్య బిర్లా ఫ్యాషన్ అండ్ రిటైల్ లిమిటెడ్ బోర్డు డైరెక్టర్లలో ఒకరిగా ఆమె పనిచేస్తున్నారు. కేవలం 17 ఏళ్ల వయసులోనే స్వతంత్ర మైక్రోఫిన్ ప్రైవేట్ లిమిటెడ్ పేరుతో తన మొదటి సంస్థను స్థాపించారు. ఇది భారత్‌లో వేగంగా అభివృద్ధి చెందుతున్న మైక్రోఫైనాన్స్ సంస్థల్లో ఒకటిగా నిలిచింది. మరోవైపు అనన్య బిర్లా, జాన్వీ కపూర్‌లు చాలా కాలంగా స్నేహితులు. ఇటీవల అనన్య బ్యూటీ- ప్రోడక్ట్స్ వ్యాపారంలోకి అడుగుపెట్టినట్లు- ప్రకటించారు. అయితే ఈ బ్రాండ్‌కు జాన్వీ కపూర్ బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరించనున్నట్లు సమాచారం. తన బ్రాండ్ కోసం జాన్వీ సహకరిస్తున్నందుకు కానుకగా అనన్య ఈ ఖరీదైన లంబోర్ఘిని కారును జాన్వీకి బహుకరించారని టాక్. జాన్వీ సినిమాల విషయానికి వస్తే.. గతేడాది దేవరతో హిట్టు- అందుకున్న ఈ భామ ప్రస్తుతం రామ్ చరణ్‌తో కలిసి పెద్ది అనే సినిమాలో నటిస్తుంది. ఈ సినిమాకు బుచ్చిబాబు సానా దర్శకత్వం వహిస్తున్నాడు.



# బ్లాక్ బస్టర్ చిత్రం లుసిఫర్

ఒకవైపు ఎల్2 ఎంపురాన్ సినిమాతో మలయాళ స్టార్ మోహన్ లాల్ విజయం అందుకున్నాడు. పృథ్వీరాజ్ సుకుమారన్ ఈ సినిమాకు దర్శకత్వం వహించగా.. బ్లాక్ బస్టర్ చిత్రం లుసిఫర్ సినిమాకి ఈ చిత్రం పార్ట్ 2గా వచ్చింది. మంజు వారియర్, టోవినో థామస్ కీలక పాత్రల్లో నటించారు. ఈ చిత్రం మార్చి 27న ప్రేక్షకుల ముందుకు వచ్చి దాదాపు రూ. 250 కోట్లకు పైగా వసుళ్లను రాబట్టింది. అయితే ఈ సినిమా తర్వాత మరో సినిమాను విడుదలకు సిద్ధం చేశాడు. ఆయన ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'తుడరుమ్'. ఈ సినిమాకు మలయాళ పాపులర్ డైరెక్టర్, ఆపరేషన్ జీవా ఫేం తరుణ్ మూర్తి దర్శకత్వం వహిస్తుండగా.. రెజపుత్ర విజువల్ మీడియా సమర్పణలో ఎమ్ రెంజిత్ నిర్మిస్తున్నారు.ఇక ఈ చిత్రంలో సీనియర్ నటి శోభన కథానాయికగా నటిస్తుంది. ఇప్పటివరకు మోహన్ లాల్, శోభన కాంబోలో 55 సినిమాలు రాగా.. ఇది 56వ చిత్రంగా రాబోతుంది. మోహన్‌లాల్‌తో చివరిగా 1987లో నటించిన శోభన దాదాపు 38 ఏండ్ల తర్వాత మళ్లీ కలిసి నటిస్తుంది. ఈ చిత్రం ఏప్రిల్ 25న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా విడుదల టీజర్‌ను విడుదల చేశారు. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. మోహన్ లాల్ ఇందులో టాక్సీ డ్రైవర్‌గా నటిస్తుండగా.. అతడి కారు అనుకోకుండా ఒక సమస్యలో ఇరుక్కుంటుంది. అయితే ఆ సమస్య ఏంటి.. ఆ కారుని వదిలిపెట్టి మోహన్‌లాల్ ఒక్కక్షణం ఎందుకు ఉండలేదు అనేది తెలియాలంటే ఈ సినిమా



# 25న విడుదల కానున్న సారంగపాణి జాతకం

టాలీవుడ్ దర్శకుడు మోహనకృష్ణ ఇంద్రగంటి, బలగం, కోర్టు సినిమాలతో గుర్తింపు తెచ్చుకున్న నటుడు ప్రియదర్శి కాంబోలో ఒక సినిమా రూపొందుతున్న విషయం తెలిసిందే. 'సారంగపాణి జాతకం' అంటూ ఈ సినిమా రాబోతుండగా.. మోహనకృష్ణ ఇంద్రగంటి దర్శకత్వంలో వచ్చిన జెంటిల్ మన్, 'సమ్మోహనం, చిత్రాలు నిర్మించిన శ్రీదేవి మూవీస్ బ్యానర్ ఈ సినిమాను నిర్మిస్తుంది. ఇప్పటికే పలుమార్లు వాయిదా పడిన ఈ చిత్రం ఏప్రిల్ 18న విడుదల కాబోతున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. తాజాగా ఈ విడుదల తేదీని కూడా వాయిదా వేసింది టీమ్. దీంతో కొత్తగా మరో విడుదల తేదీని ప్రకటించింది. ఈ మూవీను ఏప్రిల్ 25న విడుదల చేయనున్నట్లు తాజాగా ప్రకటించింది. ఈ సందర్భంగా కొత్త పోస్టర్‌ను విడుదల చేసింది. ఈ చిత్రంలో రూప కొడువాయూర్ కథానాయికగా నటిస్తుంది. ఈ సినిమాని శివలెంక కృష్ణ ప్రసాద్ నిర్మిస్తుండగా.. వి.కె. నరేష్. తనికెళ్ళ భరణి, అవసరాల శ్రీనివాస్, వెన్నెల కిశోర్, వైవా హర్ష, శివన్నారాయణ, వడ్లమాని శ్రీనివాస్, ప్రదీప్ రుద్ర, రమేష్ రెడ్డి, కల్పలత, రూపలక్ష్మి, హర్షిణి , కె.యల్.కె. మణి కీలక పాత్రలలో నటిస్తున్నారు.



# ఈడియట్ పాట రీ క్రియేట్ చేస్తున్న రవితేజ

రవితేజ హీరోగా నటిస్తోన్న 75వ చిత్రం 'మాస్ జాతర' భాను భోగవరపు దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. శ్రీలీల కథానాయిక. సూర్య దేవర నాగవంశీ, సాయి సౌజన్య సంయుక్తంగా నిర్మిస్తున్నారు. తాజాగా ఈ సినిమా నుంచి ఫస్ట్ సాంగ్ ప్రోమో విడుదలైంది. 'తు మేరా లవర్' అంటూ సాగే ఈ పాటలో రవితేజ.. 'ఇడియట్' సినిమాలోని 'చూపుల్తో గుచ్చి గుచ్చి' పాట ఐకానిక్ స్టెప్పును రీక్రియేట్ చేశారు. ఫుల్ పాట 14న విడుదల కానుంది.



# మహేశ్-రాజమౌళి చిత్రంపై భారీ అంచనాలు

2027 మార్చి 25న విడుదల అంటూ వార్త చక్కర్లు

తెలుగు ప్రేక్షకులంతా ఎంతో ఆత్రుతగా ఎదురుచూస్తున్న చిత్రాలో సూపర్ స్టార్ మహేష్ బాబు - రాజమౌళి కాంబోలో తెరకెక్కుతున్న ఈ చిత్రంపై భారీ హైప్ ఉంది. కాగా ఈ సినిమాలో ప్రముఖ బాలీవుడ్ స్టార్ హీరోయిన్ ప్రియాంక చోప్రా ముఖ్యపాత్రలో నటిస్తుండగా, పృథ్వీరాజ్ సుకుమారన్ విలన్‌గా నటిస్తున్నారట. ఆస్కార్ అవార్డు గ్రహిత కీరవాణి సంగీతం అందిస్తున్న ఈ మూవీని నిర్మాత కె ఎల్ నారాయణ ఇంచుమించు రూ. 1,000 కోట్ల బడ్జెట్‌తో నిర్మిస్తున్నారట. రెండు భాగాలుగా తెరకెక్కనున్న ఈ ప్రాజెక్ట్ నుండి, తాజాగా మొదటి భాగం విడుదలకి సంబంధించి ఓ వార్త వైరల్ అవుతుంది. రిపోర్ట్ ప్రకారం, ఈ చిత్రాన్ని మార్చి 25, 2027 న విడుదల చేయడానికి మేకర్స్ ప్లాన్ చేస్తున్నట్లు- ఫిలిం సర్కిల్‌లో వార్తలు వినిపిస్తున్నాయి. అంతే కాదు రెండో భాగాన్ని 2029 లో విడుదల చేయాలనుకుంటున్నారట. ఇందులో ఎంత వరకు నిజం ఉందో తెలియదు కానీ ప్రజంట్ ఈ వార్త వైరల్ అవుతుంది. అంతే కాదు ప్రస్తుతానికి ఆ డేట్‌నే టార్గెట్‌గా పెట్టుకొని సినిమా పనులు కంప్లీట్ చేస్తున్నారట. ఇక దీనిపై మరింత క్లారిటీ రావడం విషయం పక్కన పెడితే.. ఈ న్యూస్ పై కొందరు నెటిజన్లు సెటైర్లు వేస్తున్నారు. ఇంకా సినిమా నుండి ఎలాంటి అప్ డేట్ కూడా రాలేదు అప్పుడే విడుదల తేదీనా? అంటూ కామెంట్స్ చేస్తున్నారు. ఒకవేళ నిజంగానే డేట్ లాక్ చేసినా,

# నన్ను కాదని అనన్య పాండేను తీసుకుంటారా?

అసహనం వ్యక్తం చేసిన హీరోయిన్ నుష్రత్ బాలీవుడ్ హీరోయిన్ నుష్రత్ తాజాగా తీవ్రమైన వ్యాఖ్యలు చేసింది. తనను కాదని తన సినిమా సీక్వెల్ లో అనన్య పాండేను తీసుకోవడం బాధనిపించిందంటూ తెలిపింది. ఆమె చేసిన తాజా కామెంట్స్ బాలీవుడ్ లో సెన్సేషన్ అవుతున్నాయి. అనన్య పాండే గతంలో లైగర్ సినిమాలో నటించింది. ఆ తర్వాత తెలుగులో కనిపించకుండా పోయింది. ఇప్పుడు కేవలం బాలీవుడ్ లో మాత్రమే సినిమాలు చేస్తూ ఫుల్ బిజీగా గడిపేస్తోంది. అలాంటి అనన్య పాండే తన అవకాశాన్ని కొట్టేసిందంటూ బాలీవుడ్ హీరోయిన్ నుష్రత్ చేసిన కామెంట్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. తాజాగా ఆమె ఓ ఇంటర్వ్యూలో మాట్లాడింది. 'నేను నటించిన సినిమాకు సీక్వెల్ గా వచ్చిన డ్రీమ్ గర్ల్ 2 సినిమాలో నన్నే తీసుకుంటారని ఎంతో నమ్మకం పెట్టు-కున్నాను. కానీ నన్ను వద్దని అనన్య పాండేను తీసుకోవడం చాలా బాధగా అనిపించింది. అవతలిర వారి నిర్ణయాలను మనం కంట్రోల్ చేయలేం కదా.



Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,